Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 77 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 18-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

# ఏమిటీ ఈ ఏళ్నినో?

# ప్రపంచం ఎందుకు భయపడుతోంది?

**ఢిల్లీ :** వాస్తవానికి సముద్రాలపై ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. భూభాగం పై వాతావరణాన్ని అవి తీవ్రంగా ప్రభావితం చేస్తూ ఉంటాయి.ఉదయం ఏడు గంటలకు బయటికి వెళ్తే నెత్తి భగ్గుమంటోంది. సాయంత్రం అయినప్పటికీ వేడి తగ్గడం లేదు. మునుముందు పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదు కానీ ఇప్పటికైతే ఎండ చుక్కలు చూపిస్తోంది.. అయితే సాధారణంగా ఎండాకాలంలో ఎండలు అనేవి తీవ్రంగా ఉంటాయి. మహా అయితే 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ ఉంటాయి. కానీ ఏకంగా 46 డిగ్రీలకు మించిపోతే దాన్ని ఏమనాలి? రోజుకు పదుల సంఖ్యలో వడదెబ్బ మృతులు పతాక శీర్షికలుగా వార్తలు కావడాన్ని ఏ విధమైన విషయంగా చెప్పుకోవాలి? అయితే ఈ ఎండలు ఓ పది రోజులో నెలలోనో ఉండవట! వచ్చే ఐదు సంవత్సరాలు భూగోళం ఇలా నిప్పుల కొలిమిలాగా మండుతూనే ఉంటుందట. ఇది చెప్పింది ఎవరో కాదు.. సాక్షాత్తు ఐక్యరాజ్యసమితి.

**46 డిగ్రీలకు మించి.**

గత కొద్ది రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు మించి పోతున్నాయి. మొన్నటికి మొన్న భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం లో ఉష్ణోగ్రత 46 డిగ్రీలకు మించి రికార్డు అయింది. అయితే ఈ అసాధారణ వేడుక రెండు కారణాలు ఉన్నాయని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ఒకటి గ్లోబల్ వార్మింగ్. మరొకటి ఎల్ నినో.. వాస్తవానికి ఇవి రెండు కొత్తవి కాకపోయినప్పటికీ.. ఇప్పుడు చూపిస్తున్న అనుకోని పరిణామాలు పర్యావరణవేత్తలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కేవలం భారత దేశంలో మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంటుందనే అధ్యయనాలు వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

**ఏమిటి ఈ ఎల్ నినో..**

వాస్తవానికి సముద్రాలపై ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. భూభాగం పై వాతావరణాన్ని అవి తీవ్రంగా ప్రభావితం చేస్తూ ఉంటాయి. భూగోళంపై భారీ విస్తీర్ణంలో విస్తరించి ఉన్న పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులు భూభాగాలపై ఉష్ణోగ్రతలను, వర్షపాతాలను తీవ్రంగా ప్రభావితం చేస్తూ ఉంటాయి. పసిఫిక్ సముద్రంలో భూమధ్యరేఖ వెంబడి స్థిరంగా వీచే పవనాలను వ్యాపార పవనాలు అని పిలుస్తుంటారు. పరిస్థితులు సాధారణంగా ఉన్నప్పుడు పసిఫిక్ సముద్రంలో భూమధ్యరేఖ వెంబడి ఈ వ్యాపార పవనాలు ఉత్తరార్థ గోళంలో ఈశాన్యం నుంచి నైరుతి వైపు, దక్షిణార్థ గోళంలో నైరుతి నుంచి ఈశాన్య వైపు వీస్తూ ఉంటాయి. ఆసియా ప్రాంతంలోని సముద్ర జలాల్లోకి వేడి నీటిని తీసుకొచ్చేది, మన దేశంలోకి జూన్లో నైరుతి దిశ నుంచి ప్రవేశించే రుతుపవనాలు ఇవే. అయితే కొన్నిసార్లు పసిఫిక్ మహాసముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే పెరిగిపోతాయి. ఈ పరిస్థితినే ఎల్ నినో పిలుస్తూ ఉంటారు. ఈ పరిస్థితి ఏర్పడినప్పుడు వేడి నీరు పశ్చిమానికి, చల్లని నీరు తూర్పు వైపు కదులుతాయి. ఈ ప్రభావంతో వ్యాపార పవనాలు బలహీనపడతాయి. దీంతో భారత్ లోకి నైరుతి రుతుపవనాల రూపంలో వచ్చే ఈ పవనాలు తక్కువ వర్షపాతాన్ని ఇస్తాయి. వర్షపాతం తగ్గిపోవడంతో భూభాగం పై కరువు పరిస్థితులు ఏర్పడి, ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.

**తక్కువ ఉపరితల ఉష్ణోగ్రతలు నమోదైతే...**

ఇలా కాకుండా పసిఫిక్ మహాసముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ కంటే తక్కువగా నమోదైతే దానిని లానినో అంటారు. ఈ పరిస్థితులతో వ్యాపార పవనాలు మరింత బలపడతాయి. అవి ఈశాన్యం వైపు కదిలి భారత దేశంలో నైరుతి రుతుపవనాలు రూపంలో ప్రవేశించి భారీ వర్షపాతాన్ని ఇస్తాయి. గత మూడు సంవత్సరాలుగా పసిఫిక్ మహాసముద్రం పై లానినో పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ లానినో గత ఏడాది సెప్టెంబర్ తో పూర్తయిపోయింది. ఇప్పుడు ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో వచ్చే నెలలో భారత్ లోకి ప్రవేశించే నైరుతి పవనాలు సాధారణం కంటే తక్కువ వర్షపాతాన్ని ఇచ్చే అవకాశం ఉన్నట్టు అని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రభావం 2027 వరకు కొనసాగుతుందని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. దీనివల్ల భారత్ లాంటి పలు దేశాల్లో కరువు పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరిస్తోంది. ఇక ఉష్ణోగ్రతలు సాధారణ కంటే అధికంగా నమోదవుతాయని చెబుతోంది.

**గ్లోబల్ వార్మింగ్..**

ఇక ఎల్ నినో కు గ్లోబల్ వార్మింగ్ తోడు కావడంతో వాతావరణంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 1850బి1900 మధ్యకాలంతో పోలిస్తే దాదాపు రెండు డిగ్రీల చంటిగాడు ఉష్ణోగ్రతలు పెరిగినట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ధ్రువాల వద్ద మంచు కరిగిపోయి సముద్ర మట్టాలు పెరిగిపోతున్నాయి. మరోవైపు తీవ్రమైన ఎండ, వడగాలులు పెరిగిపోతున్నాయి. భవిష్యత్తులో ఈ పరిస్థితి పునరావృతం కాకుండా ఉండేందుకు 2015లో పారిస్ పేరుతో ప్రపంచ దేశాలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీనిని అమలు చేయడంలో మాత్రం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఆ ఫలితాన్ని ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అనుభవిస్తున్నారు.

# అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడపలేం

- -ఒక్క ఆరోపణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం
- -రాజీవ్ యువ వికాసం యువత తలరాత మార్చే పథకం
- -ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి






# గోడలు దూకడం కెటిఆర్‌కు అలవాటు:మంత్రి కొండా సురేఖ

గోడలు దూకడం కెటిఆర్‌కు అలవాటని, ఆ అలవాట్లే అందరికీ ఉంటాయని కెటిఆర్ అనుకుంటున్నారని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ట్యాపింగ్ చేయడం, స్టింగ్ ఆపరేషన్లు చేయడం బిఆర్ఎస్ వాళ్లకు అలవాటేనని మంత్రి తెలిపారు. సిఎం మీద స్టింగ్ ఆపరేషన్ చేశారా అని మంత్రి కొండా ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ చేసి అవతలి వారి రహస్యాలను తెలుసుకోవడమే కెటిఆర్ పని సురేఖ విమర్శించారు. ఇక, సెల్ఫ్ డ్రైవింగ్ గురించి కెటిఆర్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదని మంత్రి ఎద్దేవా చేశారు. కేబినెట్ విస్తరణ ఇప్పట్లో ఉంటుందని తాను అనుకోవడం లేదని, ఎమ్మెల్సీలకు అవకాశం ఇస్తారో లేదో వేచి చూడాలని మంత్రి తెలిపారు. అసెంబ్లీ లాబీలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీడియాతో సోమవారం చిట్ చాట్ చేశారు. ప్రభుత్వం కంట్రోల్‌లో యాదగిరిగుట్ట బోర్డుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిటిడి తరహాలోనే యాదగిరిగుట్ట బోర్డు ఉండాలని చట్ట సవరణ చేశామని, టిటిడికి స్వయం ప్రతిపత్తి ఉంటుందని, కానీ, యాదగిరిగుట్ట బోర్డు మాత్రం ప్రభుత్వం కంట్రోల్ లో ఉంటుందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలకు పొట్టి శ్రీరాములు పేరు పెడితే తాము ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయమని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వివాదాలు సృష్టించే విధంగా బిజెపి సభ్యులు దీనిపై మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. ఆర్కియాలజీ, దేవాదాయ, టూరిజం, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్లు యూనిట్‌గా చేస్తేనే టెంపుల్ టూరిజం పెరుగుతుందని మంత్రి కొండా చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకుండా పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయడం సాధ్యం కాద న్నారు. పురాతన ఆలయాల అభివృద్ధి కోసం రోజు దరఖాస్తులు వస్తున్నాయని, దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములను రక్షిస్తామని మంత్రి కొండా హామీనిచ్చారు. దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు మహిళా సంఘాలకు లీజుకు ఇస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. దేవాలయాల్లో ఉన్న బంగారానికి సంబంధించిన వివరాలు తెప్పిస్తున్నామని, ఒక్క వేములవాడలోనే 60 కేజీల గోల్డ్ ఉందని, అన్నీ దేవాలయాలను ఒకే గొడుకు కిందకు తీసుకువస్తామని, ప్రతి గుడి ఖర్చులను థర్డ్ పార్టీతో ఆడిట్ చేయిస్తామని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు.ఎపి సిఎంకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి కొండాటిటిడి దర్శనాల విషయంలో మంత్రి కొండా సురేఖ సంప్రదింపుల నేపథ్యంలో టిటిడి బోర్డు స్పందించింది.

# కళ్యాణ లక్ష్మీ ఇకపై కళ్యాణమస్తు:మంత్రి పొన్నం




కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. శాసనమండలిలో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిచ్చారు. ప్రభుత్వం మహిళలకు గత 10 సంవత్సరాల కంటే మెరుగైన పథకాలను తీసుకువచ్చిందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని తాము సైతం కొనసాగిస్తామని, కళ్యాణ లక్ష్మిని కళ్యాణమస్తుగా మార్చి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సంక్షేమ పథకాలతో అండగా నిలుస్తామని తెలిపారు. 2, 3 సంవత్సరాలుగా కళ్యాణ లక్ష్మీ పథకానికి సంబంధించి బకాయిలు ఉన్నాయని, వాటిని తాము పూర్తిచేయడం జరిగిందంటూ ప్రకటించారు. కళ్యాణ లక్ష్మి నిధులకు సంబంధించి ఇబ్బంది లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా ఇబ్బంది లేకుండా వివాహాలు చేసుకునే వారికి ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వివాహం జరిగిన ఎన్నో ఏళ్లకు చెక్కులు తీసుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం బకాయిలు లేకుండా తాము వెంటనే చెల్లిస్తున్నట్లు పొన్నం తెలిపారు. కళ్యాణ లక్ష్మి పెండింగ్ బకాయిలపై బిఆర్ఎస్ పార్టీ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఖచ్చితంగా తెలంగాణలో కళ్యాణ లక్ష్మి తాము బరాబర్ కొనసాగిస్తామని మంత్రి పొన్నం చెప్పారు.

# డీలిమిటేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత లేదు: కెటిఆర్



డీలిమిటేషన్ అంశంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. దేశంలో అందరికంటే ముందు డీలిమిటేషన్ వల్ల తెలంగాణకి, దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే నష్టాల గురించి మాట్లాడింది తమ పార్టీ అని గుర్తు చేశారు. డిఎంకె పార్టీ కన్నా ముందే చాలా కాలం నుంచి డీ లిమిటేషన్ వల్ల దక్షిణాదికి జరగబోయే నష్టం గురించి జాతీయ వేదికలపైన తాము మాట్లాడుతున్నామని తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంసోమవారం పిలిచిన అఖిలపక్ష సమావేశ నిర్వహణపైన, కాంగ్రెస్ పార్టీ వైఖరిపైన వారికే స్పష్టత లేదని విమర్శించారు. దేశ ప్రయోజనాల కోసం పాటుపడిన దక్షిణాది రాష్ట్రాలకు డీ లిమిటేషన్ విధానం వల్ల నష్టం జరుగుతుందని తాము చెబుతూ వస్తున్నామని అన్నారు. డీ లిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం పైన

మిగతా 2లో

# బెట్టింగ్‌పై ఉక్కుపాదం

- యాప్‌ల ప్రమోట్ చేస్తున్న 11మందిపై కేసులు
- యువతను పెడమార్గం పట్టిస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, పలువురు టీవీ నటులపై చర్యలు



హైదరాబాద్: -బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా ఆ యాప్‌లను ప్రమోట్ చే స్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లతో పా టు పలువురు టీవీ నటులపై కేసులు నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితమే బయ్యా సన్నీ యాదవ్‌పై కేసు నమోదుకాగా తాజాగా మరో 11మందిపై పంజాగుట్ట పిఎస్‌లో కేసు నమోదైంది. వినయ్ వంగళ అనే వ్యక్తి ఫిర్యాదుతో ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, టెస్టీ తేజ, కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, శ్యామల, రీతూ చౌదరి, బం డారు షేషయాని సుప్రిత, అజయ్, సన్నీ, సుధీర్‌లపై కేసులు నమోదయ్యాయి. వీరిపై 318 (4) బీఎన్ఎస్,3,3(ఎ),4 టీఎస్‌జీఎ,

మిగతా 2లో

# అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడపలేం

హైదరాబాద్ : అబద్ధాల పునాదుల మీద తాము ప్రభుత్వాన్ని నడపలేమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేండ్లు పాలించిన గత ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని, ప్రజాధనాన్ని దుబారా చేసిందని సిఎం ఆరోపించారు. గతపాలకుల దు బారా ఖర్చులను క్రోడీకరించుకుంటూ వాటి ని తగ్గించుకుంటూ క్రమంగా అప్పులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. సోమవారం సాయంత్రం అసెంబ్లీ ప్రాంగణంలో ఉపముఖ్యమంత్రి భ ట్టి విక్రమార్క మల్లు, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, మజ్లిస్ శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ, సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, విప్‌లు ఆదిశ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్, బీర్ల ఐలయ్య, రాంచంద్రనాయక్, బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ లతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ప్రస్తుతం ఒక్క ఇసుక అమ్మకాలలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని, జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైందని, ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్‌గా ఉండడం విశేషమన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువత ఉపాధికి భరోసాకల్పిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. రూ.6 వేల కోట్లతో ఐదు లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కులగణన సమాజానికి ఎక్స్ రే లాంటిదని మా నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చెప్పారని, కులగణన నిర్వహించి ఈరోజు బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించుకున్నాం, కులగణనలో బిసిల లెక్క 56.36 శాతంగా తేలింది, వారికి 42 శాతం రిజర్వేషన్లు అందజేస్తామని చెప్పారు. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం.

తమ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి యువతలో ఉత్సాహాన్ని నింపామన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.

కొందరు ఉద్దేశ్యపూర్వకంగా తనకు నాకు పరిపాలన అనుభవం లేదని, పాలనపై పట్టు రాలేదని అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా? అధికారులను తొలగించడం, బదిలీలు చేయడం వంటివి చేస్తేనే పాలనపై పట్టు సాధించినట్లు అవుతుందా ? అని సిఎం ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం అని అన్నారు. ఎక్కడా ఎలాంటి ఫిర్యాదు, ఆరోపణలు లేకుండా ప్రభుత్వ కొత్త ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల అమలులో ఎంతో పారదర్శకంగా వ్యవహరించాలని ఎమ్మెల్యేలను నిర్దేశిస్తూ నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అమలుచేయాలని అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు.

యువత తలరాతను మార్చే పథకం

రాజీవ్ యువ వికాసం పథకం రాష్ట్రంలో యువత తలరాతను మార్చే పథకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేసే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం రూపకల్పన చేసినట్లు ఆయన చెప్పారు. జూన్ రెండో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అందరికి మంజూరు పత్రాలు ఇచ్చే విధంగా క్యాలెండర్ ను ఖరారుచేశామన్నారు. అన్నిశాసనసభ నియోజకవర్గాల పరిధిలో రూ.6వేల కోట్లతో 5లక్షల నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువస్తున్నట్లు వెల్లడించారు.

నోటిఫికేషన్ విడుదల

నోటిఫికేషన్ జారీ 16.03.2025
ధరఖాస్తుల స్వీకరణ 17.03.2025 నుంచి 05.04.2025
(ఆన్‌లైన్, మండల ఆఫీసులు,ప్రజాపాలన సేవ కేంద్రాల ద్వారా)
లబ్దిదారుల ఎంపిక 06.04.2025 నుంచి 30.04.2025
మంజూరు పత్రాల ప్రదానం 02.06.2025

# డీలిమిటేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత లేదు: కెటిఆర్

పోరాడుతామని స్పష్టం చేశారు. డీ లిమిటేషన్ విషయంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఉన్న బాధ్యత ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22న చెన్నైలో జరిగే డిఎంకె సమావేశానికి బిఆర్ఎస్ తరపున తాను హాజరై తమ పార్టీ విధానాన్ని బలంగా వినిపిస్తామని తెలిపారు.

ఆడబిడ్డలపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టడమే ఇందిరమ్మ రాజ్యమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంచల్ గూడ జైలుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. సోషల్ మీడియాలో సీఎంను అసభ్యంగా వీడియోలు పెట్టారని ఆరోపిస్తూ మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్ లపై కేసులు పెట్టిన నేపద్యంలో జైలులో కేటీఆర్ వారిని పరామర్శించారు. కేటీఆర్ తోపాటు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, దాసోజు శ్రవణ్ ఉన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని, వ్యతిరేకతను చెప్తే జర్నలిస్టులను అక్రమ అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రధాన మీడియాని రేవంత్ రెడ్డి మేనేజ్ చేస్తున్నాడు కాబట్టి ప్రజలు డిజిటల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని బయట పెడితే రేవంత్ రెడ్డి బాషలోనే అయన స్థానాన్ని గుర్తు చేస్తే ఈరోజు జర్నలిస్టులను జైలులో పెడితే ఎంత వరుకు న్యాయం అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ గౌడ్, ఆకుల శ్రీనివాస్ రెడ్డి, శంకర్ గౌడ్, రంజిత్ రెడ్డి, రాజ్ కుమార్ నాయక్, సరిత యాదవ్, విజయారెడ్డి, రేవతి, తన్వీ యాదవ్, శివారెడ్డి ఇలా ఇంత మంది జర్నలిస్టులను అక్రమ అరెస్ట్ చేశారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారని కెసిఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూందేమో అన్న అపోహలో గెలిపించారని విమర్శించారు.

కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులు గుర్తుకు వచ్చేలా ఉందని అన్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆకృషాన్ని వెల్లబుచుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారని అన్నారు.

రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కి దుకాణ్ ఇదేనా అని ప్రశ్నించారు. జనం నిలదీస్తే ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపుతారా జర్నలిస్టులను జైలుకు పంపుతారా అని నిలదీశారు. ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు దాడులతో వేధిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగకుతున్నారని అన్నారు. 6 గ్యారంటీ లతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడని అన్నారు. తన భార్య పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చేవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. మా పిల్లల ప్రస్తావన తీసుకుని వచ్చినప్పుడు రేవంత్కు కుటుంబం గుర్తుకు రాలేదా..? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరు మాట్లాడితే మంచిది కాదా అని ప్రశ్నించారు.

రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి సిగ్గు తెచ్చుకోవాలి అని ఘాటుగా విమర్శలు గుప్పించారు. రేవతి యాదవ్ తన్వి యాదవ్ లకు కలిసి ధైర్యం చెప్పామని అన్నారు. వారి తరఫున న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం జనం నుంచి వచ్చిన వాళ్ళం కేసులకి భయపడే వాళ్ళం కాదని హెచ్చరించారు. వంతపడే వాళ్లకు కూడా ఇదే జరుగుతుందని అన్నారు. రేవతి తన్వి యాదవులకు జరిగిందే రేపు మిగతా జర్నలిస్టులో కూడా జరగవచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజల ఆకృషాన్ని చూపించడమే వారు చేసిన తప్పు అని నిలదీశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయల తెలంగాణ మారిందన్నారు. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది అన్నారు. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలని పిలుపునిచ్చారు..

# డీలిమిటేషన్‌కు శాస్త్రీయత

**%ఒక విధానాన్ని కనుగొనే వరకు**
**నియోజకవర్గాల పునర్విభజనను**
**వాయిదా వేయాలి ప్రస్తుత పద్ధతితో**
**తెలంగాణకు తీరని నష్టం కేంద్రంలో**
**దక్షిణాది రాష్ట్రాల పాత్ర అనివార్యం**
**కావాలి జాతీయ పార్టీలు ఒక**
**పాలసీ తీసుకురావాలి అఖిలపక్ష**
**సమావేశంలో ఆయా పార్టీల అభిప్రాయం**
**బిజెపి, బిఆర్ఎస్ గైర్హాజరు**



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో దక్షిణాది రాష్ట్రాల పాత్ర అనివార్యం గా ఉండేవిధంగా నియోజకవర్గాల పునర్విభజన ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజనపై సోమవారం సాయంత్రం అసెంబ్లీ ఆవరణలోని కమిటీ హాల్ లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, సిపిఐ, ఎంఐఎం, సిపిఎం, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్, రిపబ్లిక్ కన్ పార్టీ ఆఫ్ ఇండియా నేతలు పాల్గొని వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణా ది రాష్ట్రాలు, వాటిలో ప్రధానంగా తెలంగాణ నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై విస్తృతంగా చర్చలు, ఆలోచనలు చేయాలని సమావేశానికి హా జరైన రాజకీయ పక్షాలకు ఉపముఖ్యమంత్రి కో రారు. మన గౌరవం, ప్రాధాన్యత కాపాడుకుంటూ భారత దేశంలో మనందరి పాత్ర ఉండాలని ము ఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోరిక మేరకు ఈ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయ న తెలిపారు. అఖిలపక్ష సమావేశానికి బిఆర్ఎస్ నేతలను కూడా ఆహ్వానించినప్పటికీ వారు ప్రత్యే క రాజకీయ కారణాల తో సమావేశానికి హాజరు కాలేమని చెప్పారని ఆయన వివరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పార్లమెంట్ సమావేశంలో బిజీగా ఉండడంతో పాటు ప్రత్యేక రాజకీ య పరిస్థితుల నేపథ్యంలో హాజరు కాలేదన్నా రు. సమావేశానికి హాజరైన నాయకులు ఇచ్చిన స మాచారం మేరకు భవిష్యత్తులో ఈ అంశంపై ఏవిధంగా ముందుకు వెళ్లాలనే ప్రణాళిక రూపొందించుకునే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన ఏర్పాటును వ్యతిరేకిస్తూ శాసనసభలో చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేసి కేం ద్రానికి పంపించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో ఆందోళనలకు దారితీయకుండా మరికొంతకాలం ఇదే విధానం కొనసాగించాలని, నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఆలోచన చేయకపోతే ప్రమాదం ఉందన్న స్పృహ వారికి కలగజేయాలిని సీనియర్ నేత, మాజీ మంత్రి కె.జానారెడ్డి అభిప్రాయపడ్డారు.ఒక శాస్త్రీయపరమైన నిర్ణయం వచ్చేవరకు నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉత్తరాదిలో పెరుగుతున్న సీట్ల శాతానికి అనుగుణంగా దక్షిణాది రాష్ట్రాల్లోనూ సీట్ల సంఖ్య పెంచాలని సిపిఐ శాసనసభ పక్ష నేత కె. సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకవైపు ఈ అంశంపై పోరాటం చేస్తూ మరోవైపు సైంటిఫిక్ పరిష్కారం కోసం రాష్ట్రంలోని రాజకీయ పక్షాలు నిత్యం ఆలోచన చేయాలని కూనంనేని, వెస్లీలు అభిప్రాయం వ్యక్తం చేశారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నియోజకవర్గ పునర్విభజనపై జాతీయస్థాయిలో ఒక పాలసీని తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫెడరల్ స్టేట్ అంటే ప్రతి రాష్ట్రానికి సమాన హక్కు ఉండాలి, నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేయడం అభినందనీయమని సిపిఎం మాస్ లైన్ నేత హనుమేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఉత్తరాదిలో పెరుగుతున్న సీట్ల శాతం ప్రకారం దక్షిణాదిలోను నియోజకవర్గం పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ప్రాథమిక సమావేశమేనని రాబోయే రోజుల్లో విస్తృతంగా ఈ అంశంపై చర్చ, కార్యక్రమాలు చేపట్టాలని అఖిలపక్ష సమావేశానికి హాజరైన నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన వ్యతిరేకిస్తూ అఖిలపక్ష కమిటీ ఏ నిర్ణయం తీసుకున్న ఆచరణలో పెట్టేందుకు సిద్ధమని సమావేశానికి హాజరైన పార్టీల నేతలు తెలిపారు. సమావేశానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.జానారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, ఎంఐఎం శాసనసభక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు హనుమేష్, సూర్యం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, నెల్లికంటి సత్యం, రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి సిహెచ్.బాలకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# బెట్టింగ్‌పై ఉక్కుపాదం

66డి ఐటీఏ చట్టం -2008 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. యూట్యూబ్, వీడియోలు షాట్స్ తీస్తే ఎంత డబ్బు వస్తుంది. మంచి కంటెంట్ అయి తే వ్యూస్‌ని బట్టి చెప్పగలం. కానీ వీడియో మొదట్లోనో,మధ్యలోనో బెట్టింగ్ యాప్స్‌నకు ప్ర మోషన్లు చేస్తే వేలల్లో,

వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ నెల 21న సజ్జనార్‌తో సహా కొంతమంది సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాజాగా బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్‌చేస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేయడం గమనార్హం. యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్‌లను సామాజిక మాధ్యమాల్లో ప్రమోట్ చేస్తున్నాడనే కారణంతో యూట్యూబర్ సన్నీయాదవ్‌పై పోలీసులు కొద్ది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. తన బైక్ రైడింగ్ అనుభవాలను యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సామాజిక మాధ్యమాలలో పోస్టు చేస్తూ చాలా చురుకుగా ఉంటాడు. ఈ నేపథ్యంలోనే తన ఫాలోవర్స్ అధికంగా ఉండడంతో పైసలకు ఆశపడి యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడని, శాంతి భద్రతలు కాపాడేందుకు, యువత తప్పుదోవలో వెళ్లకుండా కాపాడేందుకు అతనిపై సుమోటోగా నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లుగా సూర్యాపేట డిఎస్‌పి రవి తెలిపారు.

# మరికొన్ని గంటల్లో భూమ్మీదకు సునీతా విలియమ్స్



ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఉత్కంఠ కలిగిస్తున్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ మరికొద్ది గంటల్లో భూమ్మీదకు రానున్నారు. 9 నెలల సుదీర్ఘ కాలం తరువాత ఎట్టకేలకు తిరిగి భూమికి ప్రయాణం కావడానికి మార్గం సుగమం కావడంతో వారి అపూర్వ ప్రయాణాన్ని నాసా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.57 గంటలకు , భారత కాలమానం ప్రకారం మార్చి 19 అంటే బుధవారం తెల్లవారు తెల్లవారు జాము 3.27 గంటలకు వారు భూమి మీదకు చేరుకోనున్నారు. వాస్తవానికి వారు బుధవారం బయలు దేర వలసి ఉండగా ఈ షెడ్యూల్‌ను నాసా ఒకరోజు ముందు జరిపింది. ఈమేరకు నాసా అప్‌డేట్ షెడ్యూల్ విడుదల చేసింది. స్పేస్‌ఎక్స్ నాసా సంయుక్తంగా పంపించిన క్రూ10 ఆదివారం ( మార్చి 16న) అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకుంది. నలుగురు వ్యోమగాములు అన్నెమెక్ క్లెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్‌లు ఐఎస్‌ఎస్‌లో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ స్థానాలను భర్తీ చేశారు.

స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ 9 లో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ బయలుదేరుతున్నారు. మంగళవారం సాయంత్రం అంతరిక్ష కేంద్రం ఫోటోలు 41 నిమిషాల పాటు తీసిన తరువాత సాయంత్రం 4.45 గంటలకు 41 నిమిషాల వ్యవధిలో సోలార్ ప్యానెల్ ద్వారా క్రూ డ్రాగన్ బ్యాటరీలు ఛార్జ్ అవుతాయి. సోమవారం రాత్రి 10.45 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) క్రూ డ్రాగన్ వ్యోమనౌక హ్యాచ్ మూసివేత ప్రక్రియ ప్రారంభమవుతుంది. సోమవారం అర్ధరాత్రి 12.45 గంటలకు అంతరిక్ష కేంద్రం నుంచి క్రూ డ్రాగన్ వ్యోమనౌక అన్‌డాకింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. విజయవంతంగా విడిపోయిన తరువాత తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.11 గంటలకు భూకక్షలను దాటుకుని వ్యోమనౌక కిందకు వస్తుంది. భూమిమీదకు ల్యాండ్ అయ్యే ముందు థ్రస్టర్ ఆన్ కాగానే కాప్సూల్ వేగం తగ్గి నెమ్మదిగా భూమి పైకి వస్తుంది. ల్యాండింగ్ మరో 3 నిమిషాలు ఉందనగా, 3 పారాచ్యూట్లు తెరుచుకుంటాయి. వీరి స్పేస్‌ఎక్స్ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి చేరువలో ఉన్న అట్లాంటిక్ సముద్రజలాల్లో దిగుతుంది. ఆ సమయానికి అక్కడ సిద్ధంగా ఉన్న స్పేస్ ఎక్స్ టీమ్ ఈ వ్యోమగాములను బయటకు తీసుకు వస్తారు.వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ తిరుగు ప్రయాణాన్ని నాసా ప్రత్యక్ష ప్రసారం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 815 గంటల నుంచి లైవ్ కవరేజి చూడవచ్చు. నాసా అధికారిక వెబ్‌సైట్ , మొబైల్‌యాప్, ఎక్స్ వంటి సోషల్ మీడియా వేదికలపై ఈ ప్రత్యక్ష ప్రసారాన్నిచూడవచ్చు.

# మహిళలను మోసం చేశామని ప్రభుత్వం అంగీకరించడం సిగ్గుచేటు: ఎంఎల్‌సి కవిత



మహిళలను మోసం చేశామని స్వయంగా ప్రభుత్వం అంగీకరించడం సిగ్గుచేటని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. మహిళా వ్యతిరేక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని స్పష్టం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి అసెం బ్లీలో దురుసుగా మాట్లాడడమే కాకుండా సోమవారం స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర: మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయబోమని చెప్పకనే చెప్పారని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తన మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కళ్యాణమస్తు పథకం పేరిట పెండ్లి సందర్భంగా ఆడపిల్ల లకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఎప్పుటి నుంచి ఇస్తారని, ఇప్పటి వరకు జరిగిన వివాహాలకు కూడా ఇస్తారా లేదా అని సోమవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ ఆ పథకాన్ని అమలు చేసే ఆలోచన లేదని తెలిపారు. దాంతో ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద విలేకరులతో ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ మెనిఫెస్టో చిత్తుకాగితమని తేలిపోయిందని,ప్రజలను, ముఖ్యంగా మహిళ లను మోసం చేయడానికే ఇబ్బడి ముబ్బడిగా కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చిందని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత తో సమానం అని పదే పదే అంటున్నారని, కానీ అవన్నీ అబద్దాలేనని శాసన మండలి సాక్షిగా బయటపడిందని వెల ్లడించారు. కళ్యాణమస్తు పథకమే కాకుండా మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న హామీ, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామన్న హామీలు అమలుపై అనుమా నాలు నెలకొన్నాయని, ప్రభుత్వ వైఖరి గమనిస్తే మహిళలను చిన్నచూపు చూస్తున్నట్లు కనిపిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వా నికి మహిళలు తప్పకుండా బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతున్నారని, మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనడానికి ఈ ఉదంతమే నిదర్శనమని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో కెసిఆర్ ఆడబిడ్డలకు అండగా నిలబడ్డారని, తల్లిదండ్రులకు అండగా పాప పుట్టునప్పటి నుండి పెళ్లి అయ్యే వరకు కెసిఆర్ వారికి వెన్నుదన్నుగా నిలిచా రని గుర్తు చేశారు.మరోవైపు, మిర్చి పంటకు రూ. 25 వేలు కనీస మద్ధతు ధర ప్రకటించాలని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మిర్చి ధరలు పడిపోయి రైతులు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడానికి నిరసనగా సహచర బిఆర్ఎస్ ఎంఎల్‌సిలతో కలిసి ఎంఎల్‌సి కవిత శాసనమండలి ఆవరణలో ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎండు మిర్చిదండలను మెడకు వేసుకొని ఎంఎల్‌సిలు విన్నూతరీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ మిర్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, గిట్టుబాటు ధరలు లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం సరికాదని సూచించారు. నాఫెడ్, మార్క్ ఫెడ్ వంటి సంస్థ ద్వారా ప్రభుత్వమే మిర్చి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సుగంధ ద్రవ్యాల బోర్డు పరిధిలోకి మిర్చి పంటను కూడా తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అలాగే, పసుపు పంటకు కూడా రూ. 15 వేల మేర కనీస మద్ధతు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు.

## : అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి

## అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉప అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత సాయమొల్ల నర్సింగ్ రాజ్



సత్యమేవ జయతే/హత్నూర: మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామంలో గుర్తుతెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహం కుడి చేతి ముఖం ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ రాజ్ మండిపడ్డారు. సోమవారం ఎల్లాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కుల వివక్షత అంటరానితనం నేటికీ గ్రామాలలో రాజ్యమేలుతుందని ఆయన మండిపడ్డారు. కులం మతం వర్గం ప్రాంతం తేడా లేకుండా భారతీయులందరూ సమానమే అని చాటిచెప్పిన మహనీయుడు ఈ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన దేవుడు మహిళలు.పురుషులతో సమానమే అని చాటి చెప్పిన మహనీయుడు భారతదేశానికి రాజ్యాంగ రూపకల్పన చేసినటువంటి గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. అలాంటి మహానుభావుడి విగ్రహాన్ని కుడి చేతి ముఖం ధ్వంసం చేసిన దుండగల పై వెంటనే రాజద్రోహం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు శాంత్తయ్య, తాళ్ల నర్సిములు. పావన్ కుమార్. బియస్ పి మండల ప్రధాన కార్యదర్శి సత్యం.ఎం ఆర్ పి ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ వినతి పత్రం




సత్యమేవ జయతే/హత్నూర: ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రమైన హత్నూర తహశీల్దార్ ఫర్విన్ షేక్ కు సిఐటియు మండల కమిటీ వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ఆశ వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని ఆశ వర్కులకు ఏఎన్ఎం గా ప్రమోషన్ కల్పించాలని ఆశ వర్కర్లకు వేతనంతో కూడిన 20 రోజులు సెలవు ఇవ్వాలని పని భారం తగ్గించాలని పారితోషికం లేని పనులు చేయించకూడదని వారు డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్




సత్య మేవ జయతే.... మనూర్మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లింకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్ఎస్ మనూర్ మండల అధ్యక్షుడు విఠల్ రావు అన్నారు. సోమవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. మాజీ సర్పంచుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే వైఖరి కొనసాగిస్తే మరో ఉద్యమం చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కన్నడ రత్న స్వర్గీయ పునీత్ రాజ్ కుమార్ ఘనంగా జన్మదిన వేడుకలు



సత్యమేవజయతేబినారాయణఖేడ్కన్నడ రత్న స్వర్గీయ పునీత్ రాజ్ కుమార్ గారి 50వ జన్మదినం పురస్కరించుకొని ప్రముఖ సామాజిక సేవ కర్త డి ఓం ప్రకాష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పునీత్ రాజ్ కుమార్ అభిమానులైన నాగనాథ్ పటేల్, దాసరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, విటల్, పండరి రెడ్డి, సూర్యకాంత్ రెడ్డి, జనార్ధన్, బాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ లో ఎన్. సి. సి యూనిట్ ను ఏర్పాటు చేయండి....ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి....

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ కు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఎన్. సి సియూనిట్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఈరోజు న్యూఢిల్లీ సౌత్ బ్లాక్ లో రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ గారితో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు %ర% బిజెపి పార్లమెంటరీ పార్టీ విప్ .కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమావేశమయ్యారు. మారుమూల ప్రాంతమైన తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్, చేవెళ్ల నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు ఈ ఎన్ సి సి యూనిట్ ను వికారాబాద్ లో ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నారు. అనేకమంది విద్యార్థిని విద్యార్థులు ఈ ఎన్ సి సి ద్వారా క్రమశిక్షణ మరియు దేశభక్తి భావనతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో కూడా రిజర్వేషన్ పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఎం.పి వివరించారు. జూలై నెల 2024 లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి వికారాబాద్ లో ఎన్ సి సి యూనిట్ ఏర్పాటు కోసం లేఖ రాయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందని ఎంపీ గారు చెప్పారు.వికారాబాద్ మునిసిపల్ పరిధిలో ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి కళాశాల ప్రాంగణంలోనీ భవనం లో, ఈ యూనిట్ ఏర్పాటు చేయడానికి కళాశాల యాజమాన్యం కూడా సంసిద్ధత వ్యక్తం చేసి, తెలంగాణ -



ఏపీ రాష్ట్రాల ఎన్ సి సి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కు లేఖ రాసిందని ఎం.పి చెప్పారు. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి కూడా ఈ యూనిట్ ఏర్పాటు చేయడానికి సానుకూలంగా స్పందించడంతో చిరకాలంగా ఎదురుచూస్తున్న వికారాబాద్ ప్రాంత వాసుల కల నెరవేరుతుందని ఎం.పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభవం వ్యక్తం చేశారు.

# బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు 2 లక్షల భీమా చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..

బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ%శ% తీసుకున్న కార్యకర్తలకు 2 లక్షల భీమా చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త నల్ల యాదయ్య ఇటీవల మరణించారు వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో సోమవారం వారి గ్రామానికి వెళ్లి బి ఆర్ ఎస్ పార్టీ నుండి మంజురైన రూ.2 లక్షలభీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బి ఆర్ స్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసానిస్తున్నది.

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుంది కాబట్టి... ప్రతి ఒక్కరూ వీలైనంత ఎక్కువ మందికి సభ్యత్వం చేయించే ప్రయత్నం చేయాలి.

పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకుంటే దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి ఆ వ్యక్తి మరణించినట్లయితే రూపాయలు.2,00,000/ భీమా పొందే అవకాశం ఉంటుంది. ప్రస్తుత%శ% రాష్ట్రంలోని ప్రజలు మరొకసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయే పరిస్థితిలో లేరుకాంగ్రెస్ పార్టీ నాయకుల పరిస్థితి చాలా దారుణంగా తయారయింది... ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మీద గ్రామాల్లో ప్రజలు నిలదీస్తుంటే సమాధానం చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు.

ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయం లేస్తే కేసీఆర్ విమర్శించడం, ప్రతిపక్ష నాయకుల మీద కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తప్ప ప్రజలకు సేవ చేయడం మీద ద్రుష్టి పెట్టేలా లేరు. కెసిఆర్ మాత్రం అధికారం ఉన్నా లేకున్నా ప్రతిక్షణం ప్రజల కోసం మాత్రమే ఆలోచిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మండల బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి, వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, రామస్వామి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగల్ల అశోక్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ శివకుమార్, పట్టణ జనరల్ సెక్రటరీ గాండ్ల మల్లికార్జున్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్ మాజీ సర్పంచులు మాధవ రెడ్డి, అంజయ్య మండల బీసీ సెల్ విభాగం అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మండల యువజన విభాగం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి మండల సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేష్, మండల యువజన విభాగం జనరల్ సెక్రటరీ ఎర్రవల్లి శ్రీధర్ రెడ్డి, సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్





గౌడ్ పులుమద్ది గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటయ్య, సీనియర్ నాయకులు దేవదాసు, ఆర్ మల్లేశం, నాయకులు భాస్కర్, మహిపాల్ రెడ్డి, రమణ, ప్రభాకర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, పెద్ది అంజయ్య, బాబు నాయక్, రవి, సురేష్ యాదవ్, లింగం, సోను రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు..రాజీవ్ యువ వికాసం పేరుతో ప్రారంభం చేసిన సీఎం రేవంత్ రెడ్డి...

సత్యమేవ జయతే.వికారాబాద్ జిల్లా. .నిరుద్యోగులు ఉపాధి కల్పించాలన్న ఆలోచనతో 6 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం "రాజీవ్ యువ వికాసం" కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2 వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తామన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో పాటు మంత్రివర్గ సహచరులు, ఆయా రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి గారు ఈ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, పథకం ప్రధాన ఉద్దేశాలను విడమరిచి చెప్పారు. "నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలి. పారదర్శకంగా ఉండాలి. అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్టంగా అమలు చేస్తాం. అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకోవాలి. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించవచ్చు.

ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఇవ్వగలిగిన చోట ఉద్యోగాలు ఇస్తున్నాం. అవకాశాలున్న చోట ఉపాధి కల్పిస్తున్నాం. నైపుణ్యాన్ని నేర్పించాల్సిన చోట వృత్తి నైపుణ్య శిక్షణనిస్తున్నాం.

రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న






పొరపాటు జరక్కుండా పారదర్శకంగా భర్తీ చేశాం. 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి జరగని బదిలీల ప్రక్రియను పూర్తి చేశాం. రాష్ట్రంలో సమస్యలను ఒకటొకటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. గతంలో నచ్చితే నజరానా నచ్చకపోతే జురిమానా విధానం ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం అలాంటి విధానానికి స్వస్తి పలికి స్పష్టమైన, విధానపరమైన నిర్ణయాలతో పరిపాలనను ప్రక్షాళన చేస్తూ ఒక పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు వివరించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే లు అధికారులు పాల్గొన్నారు..

# తెలంగాణ అంగన్ వాడి టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు 48 గంటల ధర్నా

### సి ఐ టీ యు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్....





వికారాబాద్ జిల్లా కేంద్రం లో ని కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్ వాడి జిల్లా టీచర్ లు ధర్నా చేయడం జరుగుతుంది.

ఐసిడిఎస్ నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్య విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలి అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ మినీ టీచర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వీటి కోసం అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల్లో తగిన కేటాయింపులు పెంచాలని అంగన్వాడి టీచర్లకు వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి సిఐటి యు. జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేయడం జరిగింది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నరసమ్మ జిల్లా కార్యదర్శి భారతి మాట్లాడుతూ ఈ కాలంలో ఐసిడిఎస్ సంస్థ గతం చేయాలని ఇందులో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్ సెల్పాలను పర్మినెంట్ చేయాలని అనేక సంస్థలు మరియు సుప్రీంకోర్టు గుజరాత్ హైకోర్టు తెలియజేశా ఈ అంశాలను పరిశీలించి పరిష్కారం చేయాలని కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతలను విరమించడం లేదు పైగా పేద ప్రజలతో పాటు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ నష్టం కలిగించే ఐసిడిఎస్ ప్రైవేటీకరణ నిర్ణయాలను అనేకం చేసింది ఇలాంటి పరిస్థితుల్లో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యతిరేక విధాలను అమలు చేయాలని చూడటం అన్యాయం ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాలకు పోటీగా3-6 సంవత్సరాల పిల్లలతో పీఎం శ్రీ పథకం కింద ప్రీ ప్రైమరీ ఎలిమెంటరీ కేంద్రాలను 28 జిల్లాలలో 56 కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది ఈ నిర్ణయం ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే చర్యలు తప్ప మరొకటి కాదని వారు మండిపడ్డారు మినీ టీచర్లకు పది నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని రిటైర్మెంట్ అయిన టీచర్లకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని అర్హత ఉన్న ఆయాలకు టీచర్ పోస్టులు ఇవ్వాలని వేకెన్సీ ఉన్న ఆయా టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది సిఐటి యు జిల్లా అధ్యక్షులు ఆర్ మైపాల్ అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ వనజ మంజుల బేబీ భారతి ప్రమీల సత్యమ్మ విజయలక్ష్మి తదితరులు సెక్టార్ లీడర్లు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొనడం జరిగింది

## జె. ఏ. సి. ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సదస్సులో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు ,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీస్- జె. ఎ. సి. చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్.

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటానికి అనేక వాగ్దానాలు చేసింది . అందులో ముఖ్యంగా విద్యా వ్యవస్థకు బడ్జెట్లో 15% కేటాయిస్తామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఆరు గ్యారంటీలు మరియు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని వాగ్దానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల ప్రకారం విద్యా హక్కుల చట్టం ప్రకారం 14 సంవత్సరాలు వయసు వరకు బాలబాలికలకు అందరికీ నాణ్యమైన ఉచిత విద్య బోధించే బాధ్యత ప్రభుత్వానిదే. ఎందుకో మరి కాలానుగుణంగా 2001 నుండి పాఠశాల విద్యా వ్యవస్థ నిర్వీర్యం కావడం సోచనియం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సరియైన వ్యవస్థ పాఠశాలలు క్రీడా ప్రాంగణాలు బోధించే ఉపాధ్యాయులు లేక నాణ్యత విద్య లేక గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించడం జరిగుతుంది. పేదరికంలో ఉన్న ఈ సమాజంలో అట్టడుగున ఉన్నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ ప్రజలు చాలావరకు విద్యకు దూరం కావడం జరుగుతుంది ముఖ్యంగా బాలికలు సరియైన

వసతులు లేక బాలికలకు మూత్రశాలలు బాత్రూం లాంటివి లేక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారికి విద్యా విషయంలో మెమొరండం కూడా సమర్పించడం జరిగింది. బడ్జెట్లో కేటాయించడం కొంత జరిగిన ఆ బడ్జెట్ను పూర్తిస్థాయిలో అమలు పరచకుండా ఖర్చు చేయకుండా ఇతర శాఖలకు బదిలీ చేయడం జరుగుతుంది. పోలీసు వ్యవస్థ తర్వాత విద్యా వ్యవస్థను ఉపాధ్యాయ ఆధ్యాత్మిక వర్గం ఇతర ఉద్యోగ వర్గం ఎన్నికల నుండి అన్ని పనులకు ప్రభుత్వం వాడుకుంటుంది. విద్యా వ్యవస్థ కుంటు పడటానికి మరొక కారణం ఇబ్బందిగా పాఠశాలలను స్థాపించుకోమని లైసెన్స్ ప్రైవేటు వ్యాపారులకు కేటాయిస్తూ పేదలకు చదువుకు దూరం చేయడం జరుగుతుంది. హైదరాబాద్ వరంగల్ నిజాంబాద్ ముఖ్యంగా పట్టణాల్లో అరవై ఐదు శాతం విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలోనే చదువుకోవడం జరుగుతుంది ప్రభుత్వం రోజురోజుకూడా ఈ విద్యా వ్యవస్థను ప్రైవేట్ పరం చేస్తున్నటే కనబడుతుంది పౌర సమాజం కు రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక విద్య ఉన్నత విద్య విడదీసి పేదలకు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు విద్య అందించే బాధ్యత ప్రభుత్వానిదే బాధ్యత. సుమారుగా 22 వేల పాఠశాల లు తెలంగాణ రాష్ట్రంలో అంచెలంచెలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇప్పటివరకు

వరకు మూతపడిన పాఠశాలలు మూతపడుతూనే ఉన్నాయి. రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎంత డెవలప్మెంట్ జరిగినా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని చెప్పక తప్పదు. విద్య పట్టణాల్లోనే జరుగుతుంది పల్లెలు సున్న. పల్లెల్లో ఒక్క విద్యా ఏ కాకుండా వైద్యం ఉపాధి ఉద్యోగం బ్రతుకుతెరువు కోసం కూలీలందరూ పేదలందరూ పట్టణాల బాట పడుతున్నారు పట్టణాలు క్రిక్కిరిసి మురికివాడలో కూడ సౌకర్యాలు లేక ప్రాథమిక పాఠశాలలు లేక పేదలు హైదరాబాద్ పట్టణంలో కూడా నిరాక్షర రాశులుగా మిగులుతున్నారు లెక్కలు మాత్రం గ్రామీణ ప్రాంతం నుండి హైదరాబాద్ వరకు 60 శాతం అక్షర రాశత అని ఏదో తప్పుడు లెక్కలు చూపిం చేసి అందరికీ విద్య అని నినాదాలు ఇస్తుంటారు. ఆర్ కృష్ణయా ద్వారా ఎన్నో పోరాటాలు చేయడం అందరికి తెలుసు





ప్రాథమిక విద్య నిర్వీర్యం అవుతుందని గ్రామీణ ప్రాంతం నుండి పట్టణం వరకు విద్యకు 15% బడ్జెట్ నిధులు కేటాయించాలని కూడా సమర్పించడం జరిగింది అనేక సంఘాలు పేదల కోసం సిఆర్పిఎఫ్ డిబిఎఫ్ ఎంబిఎఫ్ ప్రొటెక్షన్ ఫర్ చైల్డ్ఏడుకేషన్ అనేక సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ఎంత మొత్తుకున్నా హాస్టల్ ఏర్పాటుచేసి సౌకర్యాలు కల్పించి పేదలకు విద్య వసతులు కల్పించి విద్య ప్రమాణాలు పెంచాలని ఎన్నోసార్లు కోరాం.ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదు. పాఠశాల ముఖ్యంగా ప్రాథమిక విద్య కుంటుపడి వేరు గా ప్రైవేటు పాఠశాలలు ఎక్కువవుతుంటే ఉన్నత విద్య కూడా పేదవారికిఅందని ద్రాక్ష పండులా మారింది. ఉన్నత విద్యలో కూడా స్కాలర్షిప్లు సమయానికి ఇవ్వక సరైన సదుపాయాలు కల్పించక బడ్జెట్లో నిధులు కేటాయించక విద్యావ్యవస్థ అభాసిపాలవుతుంది. విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు ఆఫీస్ ఉద్యోగులు కూడా ఇతర పనులకు ప్రభుత్వం వినియోగించడం గమనారహంవిద్య ప్రాథమిక హక్కు కాబట్టి 15% నిధులు కేటాయించాలి కేటాయించడమే కాకుండా పూర్తిగా ఖర్చు చేసి నిర్వీర్యమైన ఈ విద్యా వ్యవస్థను పునరుజీవం చేయాలని జె. ఎ. సి.తరపున ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేకమంది పెద్దలు తమ తమ ప్రసంగంలో విద్య గురించి మాట్లాడారు మరియు ప్రభుత్వానికి మెమొరండం కూడా సమర్పించడం జరిగింది. 2025 2026 బడ్జెట్లో 15% బడ్జెట్ కేటాయించి పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని గత సంవత్సరం 50% కూడా విద్యకు ఖర్చు చేయలేదని కేటాయింపు బడ్జెట్ ఏమీ లాభం అని పేదలు వాపోతున్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివించడానికి బాధపడుతున్నారు వారి ఆత్మ విశ్వాసం సన్నగిల్లింది. ప్రైవేటు పాఠశాలలు ఫుల్లుగా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో నిలు గా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో బోధన గురించి మాట్లాడితే ప్రైవేట్ పాఠశాలలే నయం అనిపిస్తుంది కానీ పేదలు ఫీజు కట్టలేక అప్పుల పాలవుతున్నారు ఇప్పుడు కొత్త నినాదం వచ్చింది అప్పుల పాలయింది కాబట్టి జీతాలు కూడా టైం పీయలేకపోతున్నాను అంటే ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా తిరుగుబాటుకు రెడీ అవుతున్నారు ఎమ్మెల్యేలకు ఎంపీలకు లక్షల కొద్ది జీతాలు అందరికీ కోట్ల.... ఖర్చులు విద్యావ్యవస్థకు డబ్బులు లేవా... లక్షల జీతాలు ఉంటే మీరిచ్చే బోటాబోటి బడ్జెట్ కేటాయింపు ఖర్చు జీతాలకే సరిపోతున్నది. తప్పకుండా 15% విద్యా వ్యవస్థకు నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని జే .ఎ.సీ. తరపున అందరు కోరడం జరిగింది పట్టణాల్లో 65 శాతం పల్లెల్లో 55% విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 35 నుండి 45 శాతం బాలబాలికలు ప్రభుత్వపాఠశాలలో చదువుతున్నారు.

ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఉన్నత విద్య పేదలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని 15% బడ్జెట్లో విద్యకు కేటాయింపులు జరిగి చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ నిధులు మరియు అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది .ధనసిరి ప్రకాశ్ కార్యదర్శి బాలల హక్కుల పరిరక్షణ వేదిక , దళిత బహుజన ఫ్రంట్ , ఎం. వి. ఫౌండేషన్ , తల్లుల సంఘం, నెట్వర్క్ ఫర్ ప్రొటెక్షన్ అఫ్ చైల్డ్ రైట్స్ ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక , సోషల్ డెమోక్రటిక్ ఫోరం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ : ఆర్ వెంకట్ రెడ్డి ఎం.వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీ %ఇ%కాంటెస్టింగ్ పర్సన్ శంకర్, దళిత బహుజన్ ఫ్రంట్ , కన్నెగంటి రవి, రైతు స్వరాజ్య వేదిక

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం?



సత్యమేవ జయతే - హైదరబాద్ హైదరాబాద్ : నేడు తెలంగాణ అసెంబ్లీలో ఐదు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మరో బిల్లును ప్రవేశపెట్టారు.

వీటితో పాటు.. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు, దేవాదాయ చట్ట సవరణ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వీటి కంటే ముందు అసెంబ్లీ సమావే శాల్లో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. సభ నుంచి ఏఐఎంఐఎం సభ్యులు వాకౌట్ చేశారు.

స్పీకర్ నడుపుతున్న సభ తీరును వారు నిరసిస్తూ.. వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఇది గాంధీభవన్ కాదని.. అసెంబ్లీని అసెంబ్లీ గా నడపాలని ఎంఐఎం సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు.. పలు ప్రశ్నలపై మంత్రి సీతక్క సమాధానాలు చెప్పారు.

అసెంబ్లీలో ఐదు కీలక బిల్లులు ప్రవేశపెట్టిన ప్రభుత్వం..

దుబ్బాక నియోజకవర్గంలో బీసీ హాస్టల్లో చోటు చేసుకున్న సంఘటనను తెలంగాణ అసెంబ్లీ లో చర్చించడంపై విమర్శలు, వివాదాలు నెలకొన్నాయి. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఈ ఘటనను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ.. ఆత్మహత్యా యత్నం చేసిన విద్యార్థి గత రెండు రోజులుగా కోమాలో ఉన్నట్లు తెలిపారు.

ఈ సంఘటన భయటకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు. ప్రభాకర్ రెడ్డి ఈ విషయం పై తీవ్రంగా స్పందిస్తూ.. ప్రభుత్వ పక్షం ఎక్కడా ఈ విషయంలో సహాయం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు...

## వికారాబాద్ పట్టణంలో ప్రభుత్వ భూములు కబ్జాలు అవుతున్న పట్టించుకోని అధికారులు..




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పట్టణంలో ప్రభుత్వ భూములను కొంతమంది బడా వ్యాపారులు కబ్జాలు చేస్తున్నారని వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని గంగారం చెందిన 16వ వార్డు ఏం కృష్ణ వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మొరపెట్టుకున్నారు..

## అనారోగ్యంతో మృతి చెందిన పెండ్యాల శివ శంకర్ ముదిరాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన యంఇపిఎ రాష్ట్ర కమిటీ





సత్యమేవ జయతే - జయశంకేర్ భూపాలపల్లి జయశంకేర్ భూపాలపల్లి : గత కొన్ని నెలలుగా హైదరాబాద్ పట్టణంలోని ఎంఎన్ జె ప్రభుత్వ హాస్పిటల్ లో క్యాన్సర్ వ్యాధితో చికిత్స చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే. అయితే విషయం తెలుసుకున్న తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (యంఇపిఎ ) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు,

రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్ మరియు యంఇపిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో ములుగు గణపురం కి చెందిన పెండ్యాల శివశంకర్ ముదిరాజ్ గారి నివాసానికి చేరుకొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి 5000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో యంఇపిఎ రాష్ట్ర కోశాధికారి మధుసూదన్ ముదిరాజ్ గారు భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ గారు, నిప్పాని సత్యనారాయణ ముదిరాజ్, పెండ్యాల సలేంద్రం ముదిరాజ్, రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, గణపురం మండల యూత్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్,పల్లెబోయిన అరవింద్ తదితరులు ఉన్నారు.

## పార్లమెంటు ఆవరణలో అరకు కాఫీ స్టాల్

### అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటుకు స్పీకర్ ఓం బిర్లాను అనుమతి కోరిన టీడీపీ ఎంపీలు

### రెండు స్టాల్స్ ఏర్పాటుకు అనుమతి

### అరకు కాఫీ గురించి గతంలో మన్ కీ బాత్ లో ప్రస్తావించిన ప్రధాని మోదీ



అరకు కాఫీకి ప్రచారం కల్పించాలని ఏపీ సర్కార్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పార్లమెంట్ ప్రాంగణంలో స్టాల్స్ ఏర్పాటుకు అనుమతించాలని టీడీపీ ఎంపీలు గతంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరారు.

టీడీపీ ఎంపీల విజ్ఞప్తితో పార్లమెంట్ ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్స్‌కు స్పీకర్ అనుమతి ఇచ్చారు. ఈ మేరకు లోక్‌సభ డిప్యూటీ కార్యదర్శి అజిత్ కుమార్ సాహూ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయాన్ని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకు లేఖ ద్వారా తెలిపారు.

పార్లమెంట్‌లోని సంసద్ భవన్‌లో సంగం, నలంద లైబ్రరీ వద్ద సభ్యులకు ఇబ్బంది లేకుండా స్టాల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని లోక్‌సభ సచివాలయం తెలిపింది. కాగా, అరకు కాఫీ గురించి గతంలో మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ సైతం ప్రస్తావించిన విషయం తెలిసిందే

## సాగు పంటలు ఎండుతున్నాయి..?

## - అదనంగా మరో రెండు టీఎంసీల నీరు అడగండి.

## - లేదంటే మాకు ఆత్మహత్యలే శరణ్యం.





సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టు కింది రైతులు సాగు చేసిన పంటలు ప్రశ్నార్థకంగా మారాయి. పంటలు చివరి దశలో ఉన్నందువలన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎగువ నుంచి నీటి విడుదల నిలిచి పోవడంతో ఆనకట్టలో నిటి నిల్వ క్రమంగా తగ్గుతూ వస్తుంది. దీనితో ఆర్డీఎస్ లో తగ్గుతున్న నీటి నిల్వతో తడులు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో రైతులు తీర్వ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరి ఆయకట్టుకు తడులు అందాలంటే తుమ్మిల్ల ఎత్తి పోతల పథకం ద్వారనే ఇది సాధ్యమవుతుందని రైతులు వాపోతున్నారు. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో నీటి తడులు లేక పంటలు ఎండుతున్నాయన్నారు. అదనంగా మరో రెండు టీఎంసీల నీటిని ఆంధ్ర ప్రదేశ్ అధికారులతో కలిసి కర్ణాటక ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నీటి విడుదల చేయిస్తేనే వరి, మొక్కజొన్న, కంది, వేరుశనగ,కొర్ర తదితర పంటలు చేతి వచ్చెఅవకాశము ఉందని రైతులు అంటున్నారు. లేదంటే మాకు ఆత్మహత్యలే శరణ్యం అవుతాయన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు తమ దృష్టికి తీసుకొని తుంగభద్ర డ్యాం నుంచి అదనంగా రెండు టీఎంసీల నీటిని ఆర్డీఎస్ ఆయకట్టు కు విడుదల చేయించాలని కోరుతూ.. ప్రభుత్వ అధికారులు, పాలకులు, ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకోని రైతులు సాగు చేసిన పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

## చిన్నబోనాల గురుకులంలో విద్యార్థినిపై కుక్క దాడి.. ఘటనపై ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల బాలిక గురుకుల పాఠశాలలో సోమవారం విద్యార్థినిపై కుక్క దాడి చేసింది. ఈ దాడిలో విద్యార్థి నీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామానికి చెందిన గొట్టిముక్కుల డేవిడ్ రాజ్ %-% కృపారాణి దంపతుల కూతురు సువర్ణ (10) చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నది ఈ రోజు సాయంత్రం సమయంలో బాత్‌రూమ్‌కి వెళ్లేందుకు తరగతి గది నుంచి బయటకు వచ్చిన సమయంలో కుక్క ఒక్కసారిగా విద్యార్థినిపై దాడి చేసింది. ఈ ఘటనలో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థిని కేకలు వేస్తూ పరుగులు తీయగా.. తోటి విద్యార్థినులు చెదరగొట్టడంతో ప్రాణాల నుంచి బయటపడింది. ఆ తర్వాత విద్యార్థిని హుటాహుటినా ఏరియా ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో కుక్కల దాడిపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ చిన్న బోనాల సంక్షేమ గురుకుల పాఠశాలలో కుక్కల దాడికి గురైన ఉదంతంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా చిన్నబోనాల సంక్షేమ గురుకులంలో కుక్కల దాడికి గురై చిన్నారి సువర్ణ తీవ్రంగా గాయపడిన సంఘటన జంతువుల కన్నా.. క్రూరంగా ఉన్న రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. కేసీఆర్ పాలనలో చదువుల కేంద్రాలుగా ఉన్న గురుకులాలు రేవంత్ రెడ్డి పాలనలో చావుకేకలు పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రత్నాల్లాంటి 85 మంది గురుకుల విద్యార్థులను తెలంగాణ కోల్పోయిందన్నారు. గురుకుల బిడ్డల మరణాలు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే అని, ఈ పాపం రేవంత్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టదన్నారు. పాలన చేతకాని ముఖ్యమంత్రి తెలంగాణ రైజింగ్ అని చెప్పుకోవడం మీద, ప్రకటనల పేరుతో ప్రచారం చేసుకుంటూ పాలను గాలికి వదిలేసి, సొంత డబ్బాపై పెడుతున్న శ్రద్ధలో కనీసం గురుకులాల విద్యార్థుల భద్రతపై పెట్టాలని సూచించారు. విద్యాశాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రి ఇప్పటికైనా అభం శుభం తెలియని చిన్నారులను కాపాడలేకపోతే చరిత్ర మిమ్మల్ని ఎప్పటికీ క్షమించదన్నారు. గురుకుల బిడ్డల రోదనలే శాపాలై నీతి లేని మీ పాలనకుగురుకుల బిడ్డల రోదనలే శాపాలై నీతి లేని మీ పాలనకు చరమగీతం పాడుతాయని హెచ్చరించారు.

## అప్పుడే పుట్టిన పసికందును తగులబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : అప్పుడే పుట్టిన పసికందును గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించి తగులబెట్టారు. దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి క్లూస్‌టీంను పిలిపించారు. క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించారు.

అప్పుడే పుట్టిన ఆడ శిశువుగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. బతికుండగానే పసికందును కాల్చేసారా..? మృతిచెందిన పసికందు ఆధారాలు లేకుండా చేసేందుకు ఇక్కడికి తీసుకువచ్చి తగులబెట్టారా..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ఎవరు చేసారు.? ఎందుకు చేసారు..? అనే విషయాలను సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# విద్యార్ధులపై దురుసుగా ప్రవర్తించిన వార్డెన్ సదానందం పై చర్యలు తీసుకోవాలి



-



## స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ స్వేరో

సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ కాకాజీ కాలనీ లోని ఎస్సీ హాస్టల్ లో గత నెల ఫిబ్రవరి 21వ తేదీన వార్డెన్ సదానందం సార్ గారు విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించి విద్యార్థుల చేయి విరిగేలా కొట్టిన విషయం అందరికీ తెలిసిందే కానీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం అదే విధంగా ఈ సంఘటన జరిగి 25 రోజులు అవుతున్న ఇప్పటివరకు స్థానిక ఎస్సీ డీడీ మేడం గారు స్పందించకపోవడం వారిపై చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈరోజు స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు ధర్నా నిర్వహించి విద్యార్థులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది అదే విధంగా వార్డెన్ సదానందం సార్ గారిని వెంటనే విధుల నుంచి పూర్తిగా తొలగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. నోటీసులకే పరిమితం చేసి విద్యార్థులకు అన్యాయం చేయాలని చూస్తున్న ఏ అధికారులనైనా వదిలిపెట్టొద్దని తెలియజేయడం జరుగుతుంది లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు చెట్టుపల్లి శివకుమార్ , రాజ్ కుమార్ ,చరణ్ ,రఘు, శ్రీరామ్ ,కృష్ణ ,ప్రవీణ్ ,చందు తదితరులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ్ ఆలయంలో అరుదైన దృశ్యం.. శుభ సూచనగా భావిస్తున్న స్థానికులు



సత్యమేవ జయతే - భువనేశ్వర్

భువనేశ్వర్ : పూరి జగన్నాథ ఆలయంలో అరుదైన ఘటన చోటుచేసుకున్నది. జగన్నాథుడి ఆలయ శిఖరంపై ఉన్న జెండాలు ముడిపడ్డాయి. ఆదివారం ఈ సంఘటన జరిగింది. శిఖరంపై ఉన్న జెండాలు .. తీవ్రమైన గాలులకు ముడిపడ్డాయి. దీన్ని సున్య గంతిగా పేర్కొంటారు. ఇది మంగళకరమైన సంకేతమని స్థానికులు, పూజారులు అంటున్నారు.

పురాణ గాథల ప్రకారం .. సున్య గంతి ప్రక్రియ ఓ విశిష్టమైన సంప్రదాయం. బలమైన గాలులు వీస్తున్నప్పుడు.. శిఖరంపై ఉన్న జెండాలు ఆ గాలులకు అటూ ఇటూ కొట్టుకుంటాయి. ఆ జెండాలు ముడిపడడం అత్యంత అరుదు. అయితే ఆదివారం ఆ ఘటన చోటుచేసుకున్నది. చాలా బిగ్గరగా జెండాలు పెనవేసుకున్నాయి. ఇది ఆధ్యాత్మిక విశ్వసాలను మరింత బలపరుస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

పూరి శ్రీమందిరంపై ఉన్న బానాలు అంటే జెండాలు.. ఒకటిని ఒకటి అల్లుకపోయాయి. అతివేగంగా వీస్తున్న గాలుల వల్ల ఈ ప్రక్రియ ఏర్పడుతుంది. ఇలాంటి అద్భుతం జరగడం అత్యంత అసాధారణ ఘటనగా ఆలయ పూజారులు భావిస్తున్నారు. ఇది మంగళకరమైన సంకేతమని, శిఖరంపై ఉన్న జెండాలు బలంగా అల్లుకపోవడం అంటే అది మనకు రక్షణాత్మక సూచన ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని రకాల రుగ్మతలను పారద్రోలే సందర్భం ఇది అని చెబుతున్నారు. భోగభాగ్యాలకు సంకేతం అని కూడా అంటున్నారు.

మార్చి 16వ తేదీన ఆలయ పరిసరాల్లో చాలా బలమైన గాలులు వీచాయి. ఆ సమయంలో పతితపావన జెండాలు తీవ్రంగా అల్లుకపోయాయి. జెండాలు ముడిపడడం అంటే అది శక్తివంతమైన ఆధ్యాత్మిక శోభకు సంకేతమని భక్తులు విశ్వసిస్తున్నారు. దైవ దీవన ఉన్నట్లుగా కూడా భావిస్తున్నారు. సున్య గంతి ఏర్పడడం వల్ల నెగటివ్ శక్తులు పారిపోతాయని స్థానిక పురాణాలు వెల్లడిస్తున్నాయి. జెండాలు ఓ బంధంగా ఏర్పడడం అంటే.. అమితమైన భాగ్యానికి సంకేతంగా కూడా భావిస్తారు. పూరి ఆలయ శిఖరంపై ఉన్న జెండాలకు సున్య గంతి ఏర్పడడం పట్ల భక్తులు, ఆధ్యాత్మికవేత్తల్లో మరింత ఆసక్తిని పెంచింది. భక్తులు, భగవంతుని మధ్య గాఢమైన బంధాన్ని పెంచే సందర్భం ఇదే అని భావిస్తున్నారు. ఈ ఘటన విశ్వాసానికి, రక్షణకు, దైవ దీవనకు ప్రతీకగా నిలుస్తుందంటున్నారు.

## ఔరంగజేబు సమాధి వద్ద భద్రత పెంపు.. విజిటర్స్ ఐడీ చూపించాల్సిందే



సత్యమేవ జయతే - ఛత్రపతి సంభాజినగర్

ఛత్రపతి సంభాజినగర్ : మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి పై మహారాష్ట్రలో వివాదం చెలరేగుతున్న విషయం తెలిసిందే. ఆ సమాధిని తొలగించాలని కొన్ని వర్గాల నుంచి డిమాండ్ వస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు అక్కడ భద్రతను పెంచారు. సమాధిని విజిట్ చేసేవారు కచ్చితంగా తమ ఐడీ కార్డులను చూపించాల్సి ఉంటుంది. ఛత్రపతి సంబాజీనగర్ జిల్లాలోని ఖుల్దాబాద్‌లో ఔరంగజేబు సమాధి ఉన్నది. ఖుల్దాబాద్‌లో ఉన్న ఔరంగజేబు సమాధిని తొలగించాలని కోరుతూ ఇవాళ విశ్వ హిందూ పరిషత్ నేతలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి మెమోరండం కూడా సమర్పించారు. సమాధి ఉన్న ఖుల్దాబాద్ పట్టణంలో మల్టిపుల్ చెక్ పాయింట్లను ఏర్పాటు చేశారు. స్టేట్ రిజర్వ్ పోలీసు ఫోర్స్‌కు చెందిన 50 పోలీసులు, 30 మంది స్థానిక పోలీసులు పహారా కాస్తున్నారు. వేర్వేరు పాయింట్ల వద్ద 20 మంది హోంగార్డులను మోహరించారు. సమాధి వద్దకు వస్తున్న విజిటర్స్.. రిజిస్టర్‌లో తమ పేర్లు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇక్కడ శాంతి పరిస్థితి ఉందని, రూమర్స్‌ను నమ్మవద్దు అని సమాధి కేర్‌టేకర్ పర్వేజ్ కబీర్ అహ్మద్ తెలిపారు.

ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ రావడంతో.. విజిటర్ల సంఖ్య తగ్గిపోయింది. అయితే సాధారణంగా రంజాన్ సమయంలో విజిటర్స్ తక్కువగా ఉంటారు. ప్రతి రోజు వంద మంది పర్యాటకులు వస్తుంటారు. కానీ ఇప్పుడు ఆ సంఖ్య తగ్గింది. సిక్కు గురువు గురు గోబింద్ సింగ్ ఇద్దరు కుమారులు మతం మార్చుకోలేదని వారిని ఔరంగజేబు హతమార్చాడని, మారాఠా వీరుడు ఛత్రపతి సాంబాజీ మహారాజ్‌ను కూడా చిత్రహింసలు పెట్టి చంపారని, ప్రభుత్వానికి అందజేసిన తమ లేఖలో వీహెచ్‌పీ పేర్కొన్నది. కాశీ, మథుర, సోమనాథ్‌లో ఆలయాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు.

ఔరంగజేబు స్మారకం ఏదైనా.. బాధకు, బానిసత్వానికి సంకేతంగా నిలుస్తుందని, అందుకే ఆ సమాధిని తీసివేయాలని వీహెచ్‌పీ డిమాండ్ చేసింది. ఒకవేళ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోతే, అప్పుడు తాము ఆ సమాధిని తొలగిస్తామని వీహెచ్‌పీ హెచ్చరించింది.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే హిమోగ్లోబిన్ లోపించినట్లే..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

మన శరీరానికి రక్తం అనేది ఇంధనం లాంటిది. ఇందులో అనేక పదార్థాలు, సమ్మేళనాలు, విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటన్నింటినీ శరీర భాగాలకు చేరవేయడంలో హిమోగ్లోబిన్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను కణాలకు చేరవేయడంలో, తిరిగి కణాల నుంచి కార్బన్ డయాక్సైడ్‌ను ఊపిరితిత్తులకు రవాణా చేయడంలో హిమోగ్లోబిన్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. శరీరంలో హిమోగ్లోబిన్ తగ్గితే పలు లక్షణాలు కనిపిస్తాయి. హిమోగ్లోబిన్ తగినంతగా లేకపోతే రక్తం తయారు కాదు. దీంతో రక్తహీనత సమస్య వస్తుంది. ఈ సమస్య చిన్నారులు, మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఐరన్ లోపించడం మూలంగా చాలా మందికి హిమోగ్లోబిన్ సరిగ్గా తయారు కాదు. దీంతో రక్తహీనత ఏర్పడుతుంది.

ఈ లక్షణాలు ఉంటాయి..

తోటకూర, గోంగూర, బెల్లం, మాంసాహారంలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఐరన్ ఉండే ఆహారాలను తింటుంటే తద్వారా ఐరన్ లోపాన్ని అధిగమించవచ్చు. దీంతో హిమోగ్లోబిన్ కూడా సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. అప్పుడు జీవక్రియలకు ఎలాంటి ఆటంకం కలగదు. ఇక హిమోగ్లోబిన్ లోపిస్తే నాలుకపై, కను రెప్పల కింద, గోళ్లు తెల్లగా పాలిపోయి కనిపిస్తాయి. బలహీనంగా ఉంటారు. బద్దకంగా అనిపిస్తుంది. ఏ అంశంపై కూడా ఆసక్తిగా ఉండదు. ఏ పని చేయాలనిపించదు. చిన్న చిన్న పనులకే అలసట వస్తుంది. నిరాశగా ఉంటుంది. నీరసం, ఆయాసం వస్తుంటాయి. అలాగే చిన్నారుల్లో అయితే కొందరికి పొట్టలో నులి పురుగుల సమస్య వస్తుంది.

పుచ్చకాయలు..

హిమోగ్లోబిన్ తక్కువగా ఉందని పరీక్షల్లో తేలితే డాక్టర్లు ఇచ్చే మందులను వాడాల్సి ఉంటుంది. దీంతోపాటు పలు ఆహారాలను తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచవచ్చు. పుచ్చకాయలను తినడం వల్ల మనకు అనేక పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా అనేక ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ ఈ కాయల్లో ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. దీని వల్ల హిమోగ్లోబిన్ లోపం నుంచి బయట పడవచ్చు. అలాగే చెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు. వీటిల్లోనూ ఐరన్ అధికంగానే ఉంటుంది.

ఖర్జూరాలు..

ఖర్జూరాలను రోజూ 4-5 నీటిలో నానబెట్టి తింటుంటే ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్‌ను తయారు చేసేందుకు ఎంతగానో దోహదం చేస్తుంది. ఖర్జూరాల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కూడా తగ్గుతుంది. బీట్ రూట్, ఆరెంజ్, క్యారెట్ వంటి పండ్లు, కూరగాయలను రోజూ ఉదయం ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటి ద్వారా కూడా ఐరన్‌ను పొందవచ్చు. ఇవన్నీ ఐరన్‌ను అందించి హిమోగ్లోబిన్ పెరిగేలా చేస్తాయి. అలాగే నాన్ వెజ్ ప్రియులు అయితే తరచూ మాంసాహారం తీసుకోవాలి. ముఖ్యంగా గుడ్లు, చేపలను తింటుంటే రక్తం అధికంగా తయారవుతుంది. హిమోగ్లోబిన్ లోపం సమస్య కూడా తగ్గుతుంది. ఇలా పలు ఆహారాలను తీసుకుంటూ జాగ్రత్తలను పాటిస్తే హిమోగ్లోబిన్ లోపం నుంచి బయట పడవచ్చు.

# ప్రారంభమైన 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర

సత్యమేవ జయతే - పెద్దపల్లి
పెద్దపల్లి : వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి తెలంగాణ బీల్లకు మళ్లించిన అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం చేపట్టిన 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని గోదావరి తీరం నుంచి ప్రారంభం అయింది. గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కో-ఆర్డినేటర్ బొడ్డు రవీందర్‌ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చే చేయగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, నడిపల్లి దివాకర్ రావులు ప్రసంగించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. రామగుండంలోఅగ్గి అంటుకున్నదని ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా న ా గ ్ ం త ్ ం ద ్ న ా ం ్ ం . ఈ మహా పాదయాత్ర అన్నధాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే.. అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్ , 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు. పాదయాత్ర కు రూపకల్పన చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మూల విజయ రెడ్డి, కౌశిక్ హరి, రఘువీర్ సింగ్, ఉప్పు రాజ్ కుమార్ లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**యాత్ర సాగేదిలా..**

సోమవారం ఉదయం గోదావరిఖనిలో ప్రారంభమైన పాదయాత్ర.. మధ్యాహ్నానికి పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌కు చేరుకుంటుంది. భోజనం పూర్తి చేసుకొని పెద్దపల్లి శివారులోని బంధంపల్లి స్వరూప గార్డెన్‌కు నాయకులు చేరుకుంటారు. రాత్రి అక్కడ బస చేసి, రెండో రోజైన మంగళవారం ఉదయం 6 గంటలకు మళ్లీ యాత్ర ప్రారంభమై, పెద్దపల్లి మీదుగా సుల్తానాబాద్‌కు బయలు దేరుతారు. అక్కడి నుంచి కరీంనగర్‌కు చేరుకుంటారు. మూడో రోజు బుధవారం ఉదయం 6 గంటలకు బయలుదేరి అల్గునూర్ మీదుగా బెజ్జంకి ఎక్స్‌రోడ్‌కు చేరుకుంటారు. నాలుగో రోజు గురువారం ఉదయం 6 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు ఇబ్రహీంనగర్‌కు చేరుకుంటారు. సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో రాత్రి బస చేస్తారు. ఐదో రోజు శుక్రవారం ఉదయం 6 గంటలకు మళ్లీ యాత్ర ప్రారంభమై మధ్యాహ్నం కొమురవెల్లి-1 హొటల్‌కు చేరుకుంటారు. రాత్రి వరకు ప్రజ్ఞాపూర్‌కు చేరుకుంటారు. ఆరో రోజు శనివారం ఉదయం 5 గంటలకు ప్రారంభమై మధ్యలో భోజనం చేసి ఎర్రవెల్లి వరకు వెళ్తారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కన్నీటి బాధలు, రైతన్నల కన్నీటి గాధలను వివరించనున్నారు.







# ఎల్లప్పుడూ నీరసం, అలసట విపరీతంగా ఉంటున్నాయా..? అయితే ఇవే కారణాలు కావచ్చు..!

సత్యమేవ జయతే – ఆరోగ్య చిట్కాలు
మనం శారీరకంగా, మానసికంగా శ్రమిస్తే అలసటగా అనిపిస్తుంది. దీని కారణంగా నిద్ర వస్తుంది. నిస్సత్తుగా కూడా అనిపిస్తుంది. బాగా అలసట చెందితే నీరసం, ఆయాసం వస్తాయి. దీంతో శరీరం సహజంగానే విశ్రాంతి కోరుతుంది. అయితే ఎలాంటి శారీరక లేదా మానసిక శ్రమ చేయకపోయినా కొందరికి అలసటగా, నీరసంగా ఉంటుంది. ఇలాంటి వారికి ఉదయం నిద్ర లేచినప్పటి నుంచే ఈ విధంగా అనిపిస్తుంది. దీంతో ఏ పని చేయాలనిపించదు. అలాగే కాస్త పని చేసినా కూడా విపరీతంగా అలసట వస్తుంది. ఏమాత్రం శక్తి లేనట్లు ఫీలవుతారు. అయితే ఇలా ఎందుకు జరుగుతుందంటే.. పోషకాహార లోపాన్ని ఇందుకు కారణంగా చెప్పవచ్చు. రోజూ సరైన ఆహారం తీసుకుంటే ఈ సమస్య రాకుండా చూసుకోవచ్చు. పలు పోషకాలు లోపించడం వల్ల కూడా నిరంతరాయంగా అలసట, నీరసం కనిపిస్తాయి.

ఉదయం తినకపోవడం..

కొందరు ఉదయం ఎలాంటి ఆహారం తీసుకోరు. నేరుగా మధ్యాహ్నం భోజనం చేస్తుంటారు. వాస్తవానికి ఇలా చేయడం అసలు మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే రోజులో మనకు కావల్సిన ముఖ్యమైన పోషకాలను అందించే ఆహారాన్ని ఉదయమే తీసుకోవాల్సి ఉంటుంది. ఇది మనకు శక్తిని, పోషకాలను రెండింటిని అందిస్తుంది. కనుక ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేయడం తప్పనిసరి. బ్రేక్ ఫాస్ట్ చేయకపోతే శరీరంలో త్వరగా శక్తి నిల్వలు ఖర్చవుతాయి. దీంతో రోజంతా నీరసంగా ఉంటారు. చిన్న పని చేసినా అలసట విపరీతంగా వస్తుంది. కనుక ఉదయం బ్రేక్ ఫాస్ట్ మానేయకూడదు. కచ్చితంగా ఏదో ఒక ఆహారం తినాలి.

అతిగా ఉపవాసం ఉండడం..

మధ్యాహ్నం చేసే భోజనం కాస్త ఎక్కువ తిన్నా ఫర్వాలేదు. మధ్యాహ్న భోజనంలో శక్తి, చురుకుదనం కోసం కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు ఉండేలా చూసుకోవాలి. మధ్యాహ్నం కొవ్వులను తక్కువగా తినాలి. అలాగే మనం యాక్టివ్‌గా ఉండాలన్నా, చురుగ్గా పనిచేయాలన్నా రోజూ తగినంత నీళ్లను తాగాల్సి ఉంటుంది. నీళ్లను సరిగ్గా తాగితే జీవక్రియలు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించబడతాయి. దీంతో శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తుంది. మనకు శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. నీరసం, అలసట అనేవి ఉండవు. అలాగే వారంలో 1 రోజు ఉపవాసం చేయవచ్చు. కానీ మితిమీరిన ఉపవాసం మొదటికే మోసం వచ్చేలా చేస్తుంది. అతిగా ఉపవాసం చేయకూడదు.

ఐరన్ లోపించడం..

శరీరంలో తగినంత ఐరన్ లేకపోయినా కూడా నీరసం, అలసట విపరీతంగా ఉంటాయి. ఐరన్ తగ్గితే కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా లభించవు. దీంతో సహజంగానే ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోతాయి. ఇది నీరసం, అలసటను కలగజేస్తుంది. కాబట్టి ఈ లక్షణాలు కనిపిస్తుంటే ఐరన్ లోపం ఉందేమో చెక్ చేయించుకోవాలి. ఐరన్ లోపం ఉంటే డాక్టర్లు ఇచ్చిన మందులను వాడడంతోపాటు ఐరన్ ఉండే ఆహారాలను తినాలి. దీంతో నీరసం, అలసటకు చెక్ పెట్టవచ్చు. అలాగే ప్రోటీన్ల లోపం ఉన్నా, విటమిన్ సి లోపించినా కూడా చాలా మందికి అలసట, నీరసం వస్తుంటాయి. కనుక డాక్టర్‌ను కలిసి సరైన కారణాన్ని శోధించాలి. దీంతో సమస్య నుంచి బయట పడేందుకు అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంగా ఈ రెండు సమస్యలు ఉంటే అసలు నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. దీంతో తీవ్ర అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్త పడిన వారు అవుతారు.



## అసెంబ్లీలో కేటీఆర్, హరీశ్‌రావుతో తీన్మార్ మల్లన్న భేటీ



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలతో తీన్మార్ మల్లన్న బీసీ బిల్లుపై చర్చించారు. బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా బీఆర్ఎస్ నేతలను తీన్మార్ మల్లన్న కోరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ప్రభుత్వం బీసీ బిల్లు తేవటం కాదు. అవసరం అయితే కేంద్రంలో ఆమోదం కోసం జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేయాలని సీఎంకు డిమాండ్ చేస్తున్నాం. మీ సహకారం కావాలని మల్లన్న కోరారు.

## జర్నలిస్టులపై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం



సత్యమేవ జయతే – కడ్తాల కడ్తాల్ : అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితంగా ఉన్నాయని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్షీనర్సింహారెడ్డి విమర్శించారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా, సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మౌన దీక్షను చేపట్టారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జర్నలిస్టులపై అపర ప్రేమను కనబరిచిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పత్రికలపై విషం చిమ్ముతుందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం తగదని పేర్కొన్నారు. జర్నలిస్టులపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట%౫% అధికారంలోకి రాగానే మాట మార్చడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా%౫% ప్రతిపక్షాల నేతలను బట్టలు ఊడదీస్తా, రోడ్లపై ఉరికిస్తా అనే వ్యాఖ్యలు చేయడం సబబేనా అని ప్రశ్నించారు.
చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ అవివేకానికి నిదర్శమనని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంతో సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాంటి సంబంధంలేదని, ఉద్యమకారులపైకి రైఫిల్ తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకులకు తగదని హితవు పలికారు. జర్నలిస్టులపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్, బీఆర్ఎస్ కడ్తాల్ గ్రామాధ్యక్షుడు కడారి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ రమేశ్‌నాయక్, నాయకులు పాండునాయక్, వెంకటేశ్, రామచంద్రయ్య, నాగార్జున, అంజినాయక్, శ్రీనునాయక్, కుమార్, వాచ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం అమలు చేయాలి - సీఐటీయూ డిమాండ్
## తహసీల్దార్ కార్యాలయాల ముందు ఆశా వర్కర్ల ధర్నా



సత్యమేవ జయతే - నారాయణపేట
నారాయణపేట : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణిలు డిమాండ్ చేశారు. సోమవారం పేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారితోషికం పేరుతో ఆశాలను వెట్టిచాకిరీకి గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లోనే ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు పోస్టులు ఇవ్వాలన్నారు. ప్రతీ ఆదివారంతో పాటు పండుగ సెలవులను అమలు చేయాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉప తహసీల్దార్ రామకృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నాయకులు బోయిన్‌పల్లి నాగమణి, రాధిక, నర్మద, లక్ష్మీ, అనురాధ తదితరులున్నారు.అదేవిధంగా, మక్తల్ తహసీల్దార్ కార్యాలయ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఆశా వర్కర్ల నాయకురాలు గోవిందమ్మ, అమీనాబేగం, యశోద, ఇందిర, అనిత, పార్వతమ్మ, వెంకటలక్ష్మీ, సుజాత, పద్మ, లక్ష్మీ, రషీదాబేగంలు పాల్గొన్నారు.మరికల్‌లో ఆశా వర్కర్లు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు అందించారు. శశికళ, అనురాధ, కవిత, అంబిక, భారతి, సుజాత తదితరులున్నారు.మాగనూరులో తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. సీఐ టీయూ జిల్లా నాయకుడు పి.ఆంజనేయులు, ఆశాలు బాలమ్మ, పార్వతమ్మ, సుభద్రమ్మ, గౌరమ్మ, అంజమ్మ, వెంకటమ్మ తదితరులున్నారు.ఊట్కూర్‌లో ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి, తహసీల్‌లో వినతిపత్రం అందించారు. తహసీల్ ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బి.నారాయణ మాట్లాడారు. నాయకులు నరహరి, ఆశా కార్యకర్తలు బాలమణి, శివమ్మ, పద్మమ్మ, సాబేరా, జైనబ్‌బీ తదితరులున్నారు.

### భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి నియామకం..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర బీజేపీ అధిష్టానం అయనను నియమకం చేశారు వికారాబాద్ లో రాజశేఖర్ రెడ్డి బీజేపీ ని బలోపేతం చేస్తానని ఆయన అన్నారు..

## కొండాపూర్ మండల కేంద్రంలో ఆధార్ సేవలు అభినందనీయం

### -మండల కేంద్రంలో ఆధార్ సేవ కేంద్రం లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ ప్రజలు

### -ఇప్పుడు ఫినో పేమెంట్స్ బ్యాంకు కొండాపూర్ బ్రాంచ్ నందు ఆధార్ అందించడంతో హర్షం వ్యక్తం చేస్తున్న మండలంలోని పలు గ్రామాల ప్రజలు








సత్యమేవ జయతే –కొండాపూర్కొండాపూర్ మండల కేంద్రంలో ఫినో పేమెంట్స్ బ్యాంక్ కొండాపూర్ బ్రాంచ్ నందు ఆధార్ సేవలు ప్రారంభం కావడంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు వారి వారి ఆధార్ కార్డులు యొక్క అప్డేట్ల కోసం, చిన్నపిల్లల యొక్క ఆధార్ కార్డులు కొత్తవి తీసుకోవడం కోసం, పుట్టిన తేదీలు తప్పు ఉంటే సరి చేసుకోవడం కోసం, ఫోన్ నెంబర్లు అప్డేట్ చేసుకోవడం కోసం, కొత్తగా పెళ్లి అయిన వారు వారి చిరునామాలు మార్చుకోవడం కోసం, పాత ఆధార్ కార్డులలో కొంతమందికి ఆంధ్రప్రదేశ్ అని ఉంది, అది తెలంగాణ అని మళ్లీ సరిదిద్దుకోవడం కోసం చాలామంది కొండాపూర్ మండలంలోని ప్రజలు ఈ ఆధార్ సేవలు వినియోగించుకోవడం కోసం భారీ ఎత్తున వస్తున్నారు. మండల కేంద్రంలో ఆధార్ సేవ కేంద్రం ఏర్పాటు చేయడం అర్హనీయం అభినందనీయం అని పలు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సేవలు ఉదయం 9:30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ సేవలు వినియోగించుకోవచ్చని ఫినో పేమెంట్స్ బ్యాంక్ సంగారెడ్డి రీజినల్ మేనేజర్ రవీందర్ తెలిపారు. ఇంకా ఏమైనా సమాచారం కావాలంటే 9398191920 కి కాల్ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా? :

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టైన మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌లను చంచల్‌గూడ జైల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా. దాసోజు శ్రవణ్ తదితర బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.



ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమోనని అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్‌గా మాట్లాడుకుంటున్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

**బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని..**

ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్‌కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.. ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు పంపుతారా? ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.

**ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు..**

6 గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు. తన భార్యా పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్‌కు కుటుంబం గుర్తుకు రాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా..? రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలి అని కేటీఆర్ సూచించారు.

**రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది..**

బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇవాళ రేవతి, తన్వి యాదవ్‌లను కలిసి వారికి ధైర్యం చెప్పాం. వారి తరపున న్యాయపోరాటం చేస్తాం. జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదు. రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది. ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుంది. రేవతి, తన్వియాదవ్‌లకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు. ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? అని కేటీఆర్ నిలదీశారు.

**తెలంగాణ రైజింగ్ కాదు.. తెలంగాణ ఈజ్ ఫాలింగ్..**

రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. రూ. 71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్‌పూర్‌లో రేవంత్ రెడ్డి చెప్పిండు. రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణలో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కొనసాగుతున్న అంగన్వాడి దీక్షలు 48 గంటల ధర్నా

### పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు

### అంగన్వాడి ఉద్యోగులులి

### అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడీ ఉద్యోగుల వేతనాల పెంపే చర్చ జరగాలిలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు

సత్యమేవ జయతే –సంగారెడ్డి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు 48 గంటల ధర్నా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూలి అనేక సంవత్సరాలుగా అంగన్వాడి ఉద్యోగులు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గర్భిణీ స్త్రీలకు పౌష్టికారమందించడం చిన్నపిల్లలకు విద్య చెప్పడం అనేక రకాల పనులు చేస్తున్న వీరికి నేటికీ కనీస వేతనం లేదన్నారు పోరాటాల సందర్భంగా ప్రభుత్వ హామీలకే పరిమితం అవుతుందని గత ప్రభుత్వం 24 రోజుల సమ్మె సందర్భంగా కొన్ని హామీలు ఇచ్చిన అవి అమలు కాలేదు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కనీస వేతనం పెంచుతామని పర్మినెంట్ కోసం ఆలోచిస్తామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం దాటిన ఇప్పటిదాకా ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని అన్నారు



# ఆర్ ఆర్ ఆర్ రైతుల అక్రమ అరెస్టులకు సిపిఎం ఖండన

### చట్ట ప్రకారం త్రిబుల్ ఆర్ రైతులు న్యాయం అడిగితే అరెస్టులా

### ఎసిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



సత్యమేవ జయతే –కొండాపూర్ొండాపూర్ మండలం గిర్మా పూర్ గ్రామంలో త్రిబుల్ ఆర్ రైతులను అక్రమ అరెస్టులు చేయటాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తీవ్రంగా ఖండించారు. నేడు ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు

త్రిపుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు న్యాయం అడిగితే నాతో పాటు 12 మంది నీ అక్రమంగా అరెస్ట్ చేసి సంగారెడ్డి, కొండాపూర్ స్టేషన్ లకు తరలించటం అన్యాయం అన్నారు. త్రిపుల్ ఆర్ విషయం లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. రైతులకు చట్ట ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో సిపిఎం కొండాపూర్ మండలం కార్యదర్శి కే రాజయ్య, ఆర్ ఆర్ ఆర్ నిర్వాసిత నాయకులు మాజీ సర్పంచ్ మల్లేష్, నాయకులు రమేష్ మహేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# ఆడండి’ అనే వాళ్లు బాగుంటారు.. కోట్లు గడిస్తారు.. మీరే

ఇన్‌ఫ్లూయెన్సర్స్ ముసుగులో బెట్టింగ్‌యాప్స్ ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీల బెండు తీసే పనిలో పడ్డారు..పోలీసులు. ఇప్పటికే ఒకరిద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు..మిగిలిన వారిపై కూడా ఫోకస్ పెట్టారు. చ%ఖుఎచీశీశీదీవ్‌ఙఅస్త్రూజాజాం%.. ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్. బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా నెటిజన్లు చేస్తున్న పోరాటం ఇది. %ఱ+ూ=ఙ% ఎండీ సజ్జనార్ కూడా బెట్టింగ్ యాప్స్‌పై ఎప్పటినుంచో సోషల్‌మీడియా వేదికగా పోరాటం చేస్తున్నారు. దీంతో బెట్టింగ్ ప్రమోషన్ చేసిన వారిలో భయం మొదలయింది.

మీకో స్టోరీ చెబుతా వినండి. స్టోరీ కాదు.. రియల్ అండ్ హారిబుల్ ఇన్సిడెంట్. ఓ డాక్టర్.. తన దగ్గరికి వచ్చే పేషెంట్లకు మత్తు మందు ఇస్తున్నాడు. జబ్బు తగ్గించుకోడానికని వస్తుంటే.. ఆ మాయదారి వైద్యుడేమో ఇంకొన్ని జబ్బులు అంటిస్తున్నాడు. డాక్టర్ ఇంజక్షన్ ఇచ్చిన తరువాతే ఆరోగ్యం పాడవడం గమనించిన ఓ పేషెంట్.. పోలీసులకు కంప్లైంట్ ఇచ్చాడు. జనరల్‌గా ఇలాంటి కేసులను అంత సీరియస్‌గా తీసుకోరనే అనుకుంటాం మనం. కాని, కూపీ లాగితే.. చాలా దారుణమైన విషయాలు తెలిశాయి. ఆ డాక్టర్ మెయిన్ టార్గెట్.. కేవలం జబ్బులు అంటించడం కాదు ఏకంగా ప్రాణాలు తీయడం అని పోలీస్ ఎంక్వైరీలో తేలింది. ఇలా ఒక్కరినే టార్గెట్ చేయలేదు. మొత్తం ముగ్గురిని టార్గెట్ చేసి.. వాళ్లకి మార్ఫిన్ ఇంజక్షన్ ఎక్కించినట్టు తేలింది. ఓ డాక్టర్ ఎందుకని కిల్లర్‌గా మారాడని ఆరా తీస్తే.. రీజన్ ఆన్‌లైన్ బెట్టింగ్ అని తెలిసే సరికి పోలీసులు, బాధితులు నోరెళ్లబెట్టారు. పైగా ఎక్కడో విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో జరగలేదీ ఇన్సిడెంట్. ఏలూరులో జరిగింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌కు బానిసై.. లక్షలకు లక్షలు అప్పులు చేసి.. వాటిని తీర్చలేక అప్పులు ఇచ్చిన వారికే ఇంజక్షన్స్ ఇచ్చి చంపేయాలనుకున్నాడు. అది.. అలా ఉంటుంది బెట్టింగ్ మాయలో పడితే.




భీమవరంలో రొయ్యల చెరువులు ఓనర్ అంటే.. ఒక ఊరునే కొనేంత స్థితిమంతుడు అని అంటుంటారు. రొయ్యల చెరువులతో బాగా సంపాదించి శభాష్ అనిపించుకున్న ఓ కుర్రాడు.. క్రికెట్ బెట్టింగ్‌కు బానిసై.. చెరువులో చేపలు ఏమైపోతున్నా పట్టించుకోకుండా రాత్రింబవళ్లు బెట్టింగ్ కాస్తూనే పోయాడు. చివరికి.. సంపాదించిందంతా పోగొట్టుకోవడమే కాదు.. అప్పులు చేసి రోడ్డున పడ్డాడు. అదే భీమవరంలో.. మరో యువకుడు ఆన్‌లైన్ జూదానికి అలవాటు పడి.. ఉన్న ఆస్తులన్నీ అమ్ముకున్నా తీరనంత అప్పుల్లోకి కూరుకుపోయాడు. చివరికి ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడింది. ఆస్తులున్నాయ్ కాబట్టి వాటిని పోగొట్టుకుని రోడ్డునపడ్డారు. మరి.. ఏ ఆస్తులూ లేకుండానే అప్పుల ఊబిలో కూరుకుపోయిన వారి పరిస్థితేంటి? ఆ అప్పుల్లోంచి బయటపడడానికి ఒకే ఒక్క నిర్ణయం తీసుకుంటున్నారు. అదే ఆత్మహత్య. చావు తప్ప మరో దారే కనిపించనంత అగాథంలో పడిపోతున్నారు.

ఒక్క తెలంగాణలోనే ఏడాదిలో వెయ్యి మంది బెట్టింగ్ యాప్ మాయలో పడి ప్రాణాలు తీసుకున్నారని కొన్ని లెక్కలు చెబుతున్నాయి. ఈలెక్కన తెలుగు రాష్ట్రాల్లో ఎంతమంది ఉండొచ్చు, దేశవ్యాప్తంగా ఇంకెంత మంది బలైపోయి ఉండొచ్చు. అసలు.. బెట్టింగ్ యాప్ అనేది ఒకటి ఉంటుందని సామాన్యులకు చేరవేస్తున్నదెవరో తెలుసా. సోకాల్డ్ యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్. నా వంట చూడండి, నా వీడియోలు లైక్ చేయండి, తమ చానెల్ సబ్‌స్క్రైబ్ చేసుకోండని యూట్యూబ్‌లో వీడియోలు పెడుతుంటారు చూశారా.. అలాంటి వాళ్లలో కొందరే ఈ ఆత్మహత్యలకు కారకులు. ఒకరకంగా వీళ్లని హంతకులు అన్నా తప్పు లేదనుకుంటా. ఇంతకీ ఇక్కడ అర్థం కాని విషయం ఏంటంటే.. ఆస్తులు పోగొట్టుకుని ఆత్మహత్యలు చేసుకుంటున్నా సరే.. ఎందుకని ఆ ఊబిలో పడిపోతున్నారు? యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్లు అంతలా మాయలో పడేస్తున్నారా? బెట్టింగ్ యాప్ ద్వారా ఎగ్జాక్ట్‌గా ఎలా మోసపోతారు? లక్ష పోగొట్టుకున్న వాడు.. అంతటితో ఆపేయకుండా పాతిక లక్షలు, 50 లక్షలు అప్పు చేసి మరీ ఎలా పోగొట్టుకుంటున్నాడు? ఏం మాయ జరుగుతుంది బెట్టింగ్ యాప్స్‌లో? కంప్లీట్ అనాలసిస్ తెలుసుకుందాం%ౌ

%సే నో టూ బెట్టింగ్ యాప్స్! తెగ ట్రెండ్ అవుతోందీ హ్యాష్‌ట్యాగ్. కారణం చాలా సింపుల్. పోలీసులు ఒక్కొక్కరి తాట తీస్తుండడమే. ఇన్నాళ్లకు బయటికొచ్చి, ఇలా సారీలు చెప్పి, ఇంకెప్పుడూ చేయము అని చెప్పిన వాళ్లు ఇద్దరు ముగ్గురే అయి ఉండొచ్చు. కాని, ఇలాంటి చాలామంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు సీరియస్ వార్నింగ్స్ వెళ్లాయి పోలీసుల నుంచి. అందుకే ఈ మార్పు. యూట్యూబర్ హర్షసాయి లేటెస్ట్‌గా ఓ పోస్ట్ పెట్టాడు. ఇంకోసారి ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయబోను అంటూ దారికొచ్చాడు. ఇదే హర్షసాయి గతంలో ఏమన్నాడో తెలుసా. ‘నేను కాకపోతే ఇంకొకడు ప్రమోట్ చేస్తారు, అదేదో తనే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తే ఆ వచ్చే డబ్బులతో పేదలకు సేవ చేయొచ్చు’ అన్నాడు. ఒకప్పటి ఆ వీడియోను షేర్ చేసిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్.. ‘చేసేదే తప్పు.. పైగా అదేదో సంఘ సేవ చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నాడు.. చూడండి’ అంటూ హర్ష సాయిపై ఫైర్ అయ్యారు. అలా.. సజ్జనార్ నుంచి కామెంట్ వచ్చిందో లేదో హర్షసాయిపై కేసు నమోదైంది.

రీతూ చౌదరి సైతం ‘సే నో టూ బెట్టింగ్ యాప్స్’ అంటూ వీడియో రిలీజ్ చేసింది. ఓ ఏడాది క్రితం బెట్టింగ్ యాప్‌ని ప్రమోట్ చేసినందుకు ఇప్పుడు సారీ చెప్పింది. తెలిసో తెలియకో చేసిన తప్పును క్షమించాలంటూ కోరింది. టాలీవుడ్ నటి సురేఖ వాణి కూతురు సుప్రీత సైతం దారిలోకి వచ్చింది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్స్‌లో తాను కూడా ఒకరినంటూ వీడియో రిలీజ్ చేసింది. ఇప్పుడా పని చేయకపోయినా.. గతంలో ప్రమోట్ చేసినందుకు సారీ చెప్పింది. ఇక టేస్టీ తేజ అనే ఇన్‌ఫ్లుయెన్సర్ కూడా.. రెండేళ్ల క్రితం చేసిన బెట్టింగ్ యాప్ ప్రమోషన్ వైరల్ అవుతుండడంతో.. ఇకపై అలాంటి యాప్స్ ప్రమోషన్స్ చేయబోనంటూ ప్రామిస్ చేస్తూ వీడియో రిలీజ్ చేశాడు. ఇంత మార్పుకి కారణం ఏంటో తెలుసా. యూట్యూబర్ అన్వేష్. నా అన్వేషణ పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతున్న అన్వేష్.. ఐపీఎస్ ఆఫీసర్ సజ్జనార్‌తో కలిసి ఓ వీడియో చేశాడు. చాలాకాలంగా ఈ బెట్టింగ్ యాప్స్‌పై పోరాడుతున్న సజ్జనార్‌కు సపోర్ట్‌గా ‘నా అన్వేషణ’ యూట్యూబర్ కూడా ముందుకొచ్చాడు. కాకపోతే.. అంతకంటే ముందు మరో విషయం జరిగింది. చాలా హాట్‌టాపిక్ అయిందా విషయం కూడా.

తెలంగాణలోని సూర్యాపేటకు చెందిన మోటోవ్లాగర్ ‘భయ్యా సన్నీ యాదవ్’.. దేశవిదేశాల్లో బైక్ రైడింగ్ చేస్తూ పాపులారిటీ సంపాదించాడు. కాకపోతే.. ట్రేడింగ్, బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ అడ్డగోలుగా సంపాదించాడనేది ‘నా అన్వేషణ’ అన్వేష్ ఆరోపణ. ఆరోపణ కాదు.. అది వాస్తవం కూడా. ఈ విషయంపై ఇద్దరి మధ్య పెద్ద మాటల యుద్ధమే నడిచింది. సరిగ్గా అదే సమయంలో.. ఐపీఎస్ సజ్జనార్‌తో వీడియోకాల్‌లో మాట్లాడారు అన్వేష్. ఈ ఇద్దరి మధ్య సన్నీ యాదవ్ ప్రస్తావన కూడా వచ్చింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌పై భయ్యా సన్నీ యాదవ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన క్లిప్‌ను పోస్ట్ చేసిన సజ్జనార్.. ‘ఇలాంటి యూట్యూబర్స్ బతకడానికి బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయడం ఒక్కటే మార్గమట.. చూడండి ఇలాంటి వాళ్లని’ అంటూ కామెంట్ చేశారు. వాళ్లు డబ్బులు సంపాదించడానికి ఇతరుల జీవితాలు నాశనం చేయాలనుకోవడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు సజ్జన్నార్. ఆ వెంటనే.. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నందుకు సూర్యాపేట జిల్లా నూతనకల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ క్షణంలోనైనా.. సన్నీ యాదవ్‌ను అరెస్ట్ చేస్తామని సూర్యాపేట డీఎస్పీ సైతం స్టేట్‌మెంట్ ఇచ్చారు.

‘మా ఇష్టం.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తాం’ అని విర్రవీగిన ఎవరినీ పోలీసులు వదలడం లేదు. ‘లోకల్ బాయ్ నానీ’ ఇందుకు మరో ఎగ్జాంపుల్. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు విశాఖ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్వయంగా ఏపీ డీజీపీ హరీష్‌కుమార్‌కు రిక్వెస్ట్ చేశారు. ఇలాంటి వాళ్లపై యాక్షన్ తీసుకోకపోతే.. ఎంతోమంది అమాయకుల ప్రాణాలు పోతాయంటూ కోరారు. ఆ వెంటనే.. లోకల్ బాయ్ నానిని అరెస్ట్ చేశారు. ‘తాను చేసింది తప్పే.. ఇకపై బెట్టింగ్ యాప్‌లను ఏమాత్రం ప్రమోట్ చేయబోనంటూ ఓ వీడియో కూడా రిలీజ్ చేశాడు. ఇకముందు కూడా ఈ లిస్ట్‌లో చాలా మంది ఉండబోతున్నారు. ఈమధ్య ‘నా అన్వేషణ’ అన్వేష్.. బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్‌ని టార్గెట్ చేశాడు. పల్లవి ప్రశాంత్ కూడా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసి కోట్లు గడించాడనే వాదన వినిపిస్తోంది. సో.. ఈ లిస్టులో పల్లవి ప్రశాంత్ కూడా ఉండొచ్చనే డిస్కషన్ గట్టిగా వినిపిస్తోంది. ఆల్రెడీ లోకల్ బాయ్ అరెస్ట్ అయ్యాడు. సన్నీ యాదవ్ కోసం వెతుకుతున్నారు. లేటెస్ట్‌గా హర్ష సాయిపై కేసు రిజిస్టర్ అయింది. వీరితో పాటు యాంకర్ శ్యామల, విష్ణు ప్రియ, సుప్రీత, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్, రీతు చౌదరి, టేస్టీ తేజ.. ఇలా 11మంది యాక్టర్స్, ఇన్‌ఫ్లుయెన్సర్లపై పంజాగుట్ట కేసులు నమోదుచేశారు పంజాగుట్ట పోలీసులు.

ఆల్ ఆఫ్ సడెన్.. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు వీడియోలు చేసి మరీ సారీ ఎందుకు చెప్పారా అని అందరూ అనుకున్నారు. కారణం.. తమపై కేసులు నమోదవుతాయని తెలిసింది కాబోలు. అందుకే, గతంలో తప్పు చేశాం, ఇకపై తప్పు చేయబోం అంటూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు.

తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన కారణంగా.. చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారు. లక్షలు అప్పు చేసి ఆస్తులు అమ్ముకున్నారు. అప్పులు తీర్చలేక ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయి. మరి.. ఆ తప్పుకు శిక్ష వేయొద్దా..! ఒకప్పుడు.. ‘నా మాట నమ్మండి.. బెట్టింగ్ యాప్స్‌లో పెట్టుబడి పెట్టండి’ అని చెప్పింది వీళ్లే కదా. వీళ్ల వల్లే కదా ఆత్మహత్య చేసుకుంది. మరి.. సారీ చెప్పేయగానే అలాంటి వాళ్లని వదిలేయాలా? అసలు.. బెట్టింగ్ యాప్స్ మాయలో పడడానికి వీళ్లెలా కారణమవుతున్నారు? ఒక్కసారి యాప్ వాడాక.. ఎలా ట్రాప్‌లోకి దించుతున్నారు.

అదృష్టమో, వాళ్లు పడ్డ కష్టమో.. సోషల్ మీడియాలో వీడియోలు చేస్తూ కొందరు సెలబ్రిటీలు అయ్యారు. ఇంకొందరు సెలబ్రిటీలు.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లుగా మారిపోయారు. లక్షల్లో సబ్‌స్క్రైబర్లు ఉండే సరికి.. వాళ్లేం చెప్పినా కరెక్టే అనే మాయలో పడిపోతుంటారు సామాన్యులు. కొందరు సినిమా హీరోలు, క్రికెటర్లు, టీవీ సీరియల్స్‌లో ఫేమస్ అయినవాళ్లు, టీవీల్లో కనిపించే వాళ్లు.. వీళ్లందరూ చెప్పేది నిజమే అనే భ్రమలో ఉంటారు చాలామంది. సరిగ్గా దీన్నే క్యాష్ చేసుకుంటాయి కొన్ని ఇల్లీగల్ యాప్స్. ‘ఒక్కసారి మా యాప్‌ని ప్రమోట్ చేయండి’ అని ఓ ఒప్పందం చేసుకుంటాయి. అలా ఒక్కసారి బెట్టింగ్ యాప్‌ని ప్రమోట్ చేసినందుకు ఎంతిస్తారో తెలుసా. హర్షసాయి మాటల్లో చెప్పాలంటే.. ఏడాదికి వంద కోట్ల నుంచి 500 కోట్ల రూపాయల వరకు ఆఫర్ చేశారట. అందుకే.. ‘అంత డబ్బు ఎందుకు పోగొట్టుకోవాలి, ఆ ప్రమోషనేదో తానే చేస్తున్నా’ అంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. బెట్టింగ్ యాప్‌లపై నిషేధం ఉందని తెలిసినా.. ఎందుకని ప్రమోట్ చేస్తారంటే.. ఆ యాప్ నిర్వాహకులు ఇచ్చే కోట్ల రూపాయల వల్లే. హర్ష సాయి ఎంతోమంది పేదలకు సాయం చేశాడని చెబుతుంటారు. మరి.. ఆ డబ్బంతా ఎక్కడిది? కొందరు నోట్ల కట్టలు రోడ్లపై విసిరేస్తూ ఫేమస్ అయ్యారు. ఆ డబ్బంతా ఎక్కడిది? ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పంపించే నోట్ల కట్టలే. ఆ డబ్బు తీసుకుని.. తాము చాలా మంచోళ్లం అని కలరింగ్ ఇస్తాడు. అలా నమ్మిన సబ్‌స్క్రైబర్లు.. ఇన్‌ఫ్లుయెన్సర్లు ఏం చెబితే అది చేస్తారు. అలా.. వాళ్లు చెప్పారనే బెట్టింగ్ యాప్స్‌ని డౌన్‌లోడ్ చేసుకుని నిలువునా మోసపోయిన వాళ్లు కోకొల్లలు.

ఇలాంటి వాళ్లు నాలుగు రకాలుగా జానాల్ని మోసం చేస్తున్నారు. ఒకటి ఫేక్ ప్రమోషన్స్. పెద్ద మొత్తంలో డబ్బు చూపించి, ఇదంతా ఫలానా బెట్టింగ్ యాప్‌లో సంపాదించానని చెబుతుంటారు. రెండోది.. సక్సెస్ స్టోరీలు. ఓ బెట్టింగ్ యాప్ లో డబ్బులు పెట్టానని, లక్షలు గెలిచానని, మీరు కూడా పెట్టండి అంటూ ఊరిస్తారు. ఇక మూడోది లింక్ మాయాజాలం. ఇన్ఫ్ల్యూయన్సర్లు ఓ పోస్ట్ పెడతారు. దాని కింద లింక్ పెట్టి క్లిక్ చేసి జాయిన్ అవ్వమంటారు. ఇలా చేస్తో ఒక్కోసారి మన ఫోన్ హ్యాక్ కూడా అవుతుంది. నాలుగోది.. ఫేక్ గ్యారెంటీ. మీకు బెట్టింగ్ గేమ్స్ ఆడే అనుభవం లేదా, డబ్బులు పోతాయని భయపడుతున్నారా.. మరేం టెన్షన్ లేదు, నాతో కలిసి ఆడండి, మీ డబ్బు ఎక్కడికీ పోదు, వందశాతం గెలుపు గ్యారెంటీ అంటూ ఊరిస్తారు. దీనికి కొంత సబ్‌స్క్రిప్షన్ ఫీజు కూడా తీసుకుంటారు. కాని, ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్‌ను ఎలా ప్రచారం చేసినా అది నేరమే.

సాధారణంగా ఇలాంటి బెట్టింగ్ యాప్స్ సామాన్యులకు అందుబాటులో ఉండవు. వాటి పేర్లు కూడా చాలామందికి తెలీవు. ఎక్కడుంటాయి, ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలనే వివరాలేవీ తెలీవు. కాని, ఆ వివరాలన్నీ అరటిపండు ఒలిచినట్టు చెబుతున్నది ఈ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, సెలబ్రిటీలే. డబ్బులకు కక్కుర్తి పడి, బెట్టింగ్‌ల వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిసీ.. జీవితాలతో చెలగాటమాడుతున్నారు. బెట్టింగ్ యాప్స్ ద్వారా తమకు లక్షలు, కోట్లు వచ్చాయ్.. మీరూ ఆడండి, కోటీశ్వరులు అవండి అని ప్రచారం చేస్తున్నారు. ఈజీ మనీకి అలవాటు పడ్డ యువకులు.. బెట్టింగ్‌లకు పాల్పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మరొకొందరైతే.. సొంత ఇంట్లోనే దొంగతనం చేస్తున్నారు. అదీ చాలక.. హత్యల వరకు వెళ్తున్నారు.

ఒక్కటి మాత్రం నిజం. బెట్టింగ్ యాప్స్ వల్ల డబ్బులు సంపాదించిన వాడు ఒక్కడంటే ఒక్కడు కూడా లేడు. తాము బాగా సంపాదించామని ఎవరైనా చెబితే.. చెవిలో పూలు పెడుతున్నట్టే. అలా ఎలా చెప్పాల్సి వస్తోందంటే.. బెట్టింగ్ యాప్స్‌లో చాలా వరకు ఫేక్ గేమ్ యాప్స్ ఉంటాయి. ఏ ఒక్కడూ డబ్బులు గెలుచుకోలేని విధంగా యాప్‌ను ముందే ప్రోగ్రామ్ చేసి పెడతారు. సో.. ఏ ఒక్కరూ గెలిచే ఛాన్సే ఉండదు. మరి.. ఒక్కసారంటే మోసపోతారు. పదే పదే ఎందుకని మోసపోతుంటారు? ఇక్కడే మరో లాజిక్ నడుస్తుంది. ఫస్ట్‌టైమ్ వెయ్యి రూపాయలు పెట్టిన వాడికి 10వేలు గెలిచినట్టు చూపిస్తాడు. అలాగని వెంటనే ఆ 10వేలు ఇవ్వడు. మరో గేమ్‌కు ఉసిగొల్పుతాడు. ‘అదేం వద్దు.. ఆ 10వేలు చాలు’ అనుకుంటే కుదరదు. సో, మరో గేమ్ ఆడేందుకు బోనస్ కట్టమంటాడు. ఎలాగూ 10వేలు గెలిచాం కదా.. పోతే వెయ్యి రూపాయలే కదా అని డిపాజిట్ చేస్తారు. అలా.. మభ్యపెట్టి డిపాజిట్ కట్టించుకుంటారు, గెలిచినట్టు చూపిస్తూనే ఉంటారు. గెలిచిన అమౌంట్ పక్కన కనిపిస్తూనే ఉంటుంది. తీరా ఆ అమౌంట్ తీసుకుందాం అనుకునే సరికి.. యాప్ స్లో అవుతుంది. ఎంతసేపైనా ఆ యాప్‌లో ట్రాన్సాక్షన్ ముందుకెళ్లదు. సో, అప్పటికే లక్షలకు లక్షలు పెట్టి ఉంటారు కాబట్టి.. ఇక ఆ అమౌంట్ ఎప్పటికీ తిరిగి రాదు. ఈ బెట్టింగ్ యాప్స్‌లో ఎన్నో రకాలున్నాయ్. అవన్నీ డబ్బులు దోచుకునేవే. షట్ డౌన్ ఛీటింగ్ అనే మరో రకమైన మోసం ఉంది. యాప్ ఓపెన్ చేశాక.. మినిమమ్ అమౌంట్ డిపాజిట్ చేయమని అడుగుతారు. ఒక్కసారి డిపాజిట్ చేశాక.. ఇక ఆ యాప్ పనిచేయదు. ఇంకోరకమైన మోసం కూడా జరుగుతుంది. యాప్‌లో లాగిన్ అవ్వాలంటే.. మన ఫోన్ డేటాను వాడి చేతిలో పెట్టాలి. ఆ డిటైల్స్‌తో బ్యాంక్ అకౌంట్లను సైతం హ్యాక్ చేస్తారు. సరే.. డబ్బు పోతే పోయింది ఇకనైనా ఆ జోలికి పోకుండా ఉందాం అనుకునే వాళ్లుంటారు. వాళ్లలో కొంతమంది ఆత్మహత్యకు పాల్పడుతుంటారు. కారణం.. బెదిరింపులు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కి అలవాటైన రెగ్యులర్ కస్టమర్లకు అప్పులు కూడా ఇస్తుంటారు. అలా.. లక్షలకు లక్షలు అప్పు చేయిస్తారు. తీరా ఆ అప్పు తీర్చకపోతే.. గంటల్లోనే ఇంటి మీదకి మనుషులను పంపిస్తారు. ఇంటా బయటా పరువు తీస్తాం, చంపేస్తాం, కుటుంబాన్ని నాశనం చేస్తాం అంటూ బెదిరిస్తారు. అలాంటి పరిస్థితుల్లో పోలీసులకు కంప్లైంట్ చేయాలనే విచక్షణా జ్ఞానం పనిచేయక.. ఆత్మహత్య చేసుకుంటుంటారు. ఇంట్లో తెలిస్తే పరువు పోతుందని, తల్లిదండ్రులకు అగౌరవం అని ప్రాణాలు తీసుకుంటుంటారు.

ఒకప్పుడు పేకాట.. కుటుంబాల్ని నాశనం చేసింది. ఇప్పుడు స్మార్ట్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్ జూదం చేతిలోకే వచ్చేసింది. డ్రగ్స్‌కు బానిసైతే నాశనమయ్యేది ఆ ఒక్కడే. కాని, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైతే కుటుంబాలకు కుటుంబాలే నాశనమవుతాయి. గతేడాది అక్టోబర్‌లో బోధన్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. తాను మాయలో పడడమే కాకుండా.. తల్లిదండ్రులతోనూ అప్పులు చేయించాడు. చివరికి తల్లిదండ్రులతో కలిసి తాను కూడా ఉరేసుకొని చనిపోయాడు. వరంగల్‌లో బీటెక్ సెకండ్ ఇయర్ చదివే ఓ స్టూడెంట్.. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి తన కుటుంబ స్థాయికి మించి అప్పులు చేశాడు. తల్లిదండ్రులకు మొహం చూపించలేక ఆత్మహత్య చేసుకున్నాడు.

మరి.. ఈ బెట్టింగ్ యాప్స్‌ను నిషేధించలేమా? ఒకరకంగా వీటిని నియంత్రించడం కష్టతరమే. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్–1867 ప్రకారం ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ చాలా ప్రాంతాల్లో చట్టవిరుద్ధం. కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ బెట్టింగ్ యాప్స్‌ను పూర్తిగా నిషేధించాయి. కాకపోతే, కొన్ని యాప్‌లు విదేశీ లైసెన్స్ ద్వారా మనదేశంలో పని చేస్తున్నాయి. వీటిని నియంత్రించడం అసాధ్యం. సో, మన చేతిలో ఉన్నదల్లా.. వాటికి దూరంగా ఉండడమే. బెట్టింగ్ యాప్స్‌తో డబ్బులు సంపాదించిన వాడు ఒక్కడూ లేడనే విషయాన్ని తెలుసుకోవడమే. ఇంతకు మించి చేసేదేం లేదు.

## అలాంటి వారు క్రెడిట్ కార్డులు తీసుకుంటే

## కుప్పలుగా అప్పులు.. నిపుణులు చెప్పే మాటలు వింటే షాక్..!

బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా వివిధ సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా చాలా బ్యాంకులు ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డుల వినియోగం చాలా పెరిగింది. చాలా మంది చిన్న చిన్న అవసరాలకు ఇతరులపై ఆధారపడే బదులు క్రెడిట్ కార్డులు తీసుకోవడమే ఉత్తమం అని భావిస్తున్నారు. ఇప్పుడు చిన్న అవసరాలకే అని తీసుకునే క్రెడిట్ కార్డు భవిష్యత్‌లో అప్పుల ఊబిలో కూరుకునేలా చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

%ప్రస్తుత రోజుల్లో క్రెడిట్ కార్డు తీసుకోవడం సర్వసాధారణమైపోయింది. బ్యాంకులు కూడా వినియోగదారులను పెంచుకునేందుకు ప్రత్యేక ఆఫర్లను ఇస్తూ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. ముఖ్యంగా లైఫ్ టైమ్ ఫ్రీ క్రెడిట్ కార్డుల జోరు భారీగా పెరిగింది. ఉద్యోగస్తులను లక్ష్యంగా చేసుకుని ఈ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. అయితే ఫైనాన్షియల్ డిసిప్లేన్ లేని వారు ఇలా క్రెడిట్ కార్డులను తీసుకుంటే అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కొన్ని లక్షణాలు ఉన్న వారు క్రెడిట్ కార్డులను తీసుకుంటే చాలా ఇబ్బందిపడతారని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి లక్షణాలు ఉన్న వారు క్రెడిట్ కార్డులు తీసుకోకూడదో? ఓ సారి చూద్దాం. కొంతమందికి తాము చూసే ప్రతిదాన్ని కొనాలని అనిపిస్తుంది. ముఖ్యంగా బయటకు వెళ్తే చాలు ఏదైనా వస్తువు కొనకుండా ఇంటికి రాలేదు. దీనిని ఇంగ్లీషులో “ఇంపల్సివ్ షాపింగ్” అని పిలుస్తారు. ఈ తరహా లక్షణాలు ఉన్న వారు క్రెడిట్ కార్డుల తీసుకుంటే అవసరం ఉన్నా.. లేకపోయినా అధికంగా కొనుగోళ్లు చేసి అప్పుల పాలయ్యే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈఎంఐకొంతమంది రుణాలు, గ్రూప్ రుణాలు, వ్యక్తిగత రుణాలు తీసుకుంటూ ఉంటారు. అందువల్ల క్రమం తప్పకుండా ఆయా రుణాలకు సంబంధించి ఈఎంఐలు చెల్లిస్తూ ఉంటారు. ఇలాంటి వారు కూడా క్రెడిట్ కార్డుల తీసుకునే సమయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఏదైనా వస్తువు కొనుగోలు చేయాలంటే ఉత్సాహంగానే ఉంటుంది కానీ




బిల్లు కట్టినప్పుడు మాత్రమే కష్టం తెలుస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

కొంతమంది క్రెడిట్ కార్డులో కనీస చెల్లింపు చేస్తే సరిపోతుందని అనుకుంటారు. ఇది అతి పెద్ద తప్పు. ఎందుకంటే మిగిలిన బ్యాలెన్స్ వడ్డీని పెంచుతూనే ఉంటుంది. ఉదాహరణకు మీరు రూ.10 వేలు ఖర్చు పెట్టి ఆరు నెలల పాటు మినిమమ్ బ్యాలెన్స్ మాత్రమే చెల్లిస్తే అప్పు రూ. 15,000 అవుతుంది.

అప్పు మీద అప్పు

ఇప్పటికే 4 లేదా 5 అప్పులు ఉన్నవారు క్రెడిట్ కార్డు తీసుకోవాలా? వద్దా? అని జాగ్రత్తగా ఆలోచించాలి. మీ జీతం మీద మాత్రమే ఆధారపడితే అప్పులు పెరిగినప్పుడు సమస్యగా మారవచ్చు.

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

# ఇది వినోదం కాదు విషాదాంతం




ఆన్‌లైన్ బెట్టింగ్ మాయాజాలంలో ఎన్నో కుటుంబాలు బలైపోతున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లను వ్యసనంగా మార్చుకుని అధిక వడ్డీలకు అప్పులు చేసిన భారీ మొత్తంలో కూరుకుపోతున్నారు. మొబైల్ ఓపెన్ చేస్తే చాలు వన్ ఎక్స్‌బెట్, మెగాపరి, మోస్ట్‌బెట్, పరిపీన, పరిమ్యాచ్, 10 సిఆర్ఐసి, మెల్‌బెట్, మేట్‌బెట్, 1 ఎక్స్‌బెట్, బిసి డాట్ గేమ్, 22 వైట్, రాజా బెట్, స్టేక్ డాట్ కమ్, డఫ్ఫాబెట్ వంటి ఎన్నో అఫీషియల్, అనఫీషియల్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. యూట్యూబ్ సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో రూ. 100 పెడితే రూ. 1000 ఇస్తామంటూ బెట్టింగ్ యాప్స్ యాడ్ పేరుతో మోసం చేస్తున్నారు. కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. 100 కు రూ. 200, 1000 కు రూ. 2000, రూ. 3000 ఇస్తూ మెల్లగా యువతను ఈ ఊబి లోకి దింపుతున్నారు. ప్రస్తుతం యువత పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలూ ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌లో కూరుకుపోతున్నారు.గతంలో ఈ వ్యసనం కొంతమంది యువతకే పరిమితం కాగా, ఇప్పుడు అది ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు, ఇలా తేడాలేకుండా ప్రతి ఒక్కరూ బెట్టింగులు ఆడుతున్నారు. అయితే ఈ బెట్టింగులు ఆడేవారిలో 99 శాతం మంది చేతులు కాల్చుకుని ఆర్థికంగా చితికిపోతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో భారీగా సంపాదించవచ్చని అనుకుంటున్నారు. అప్పులు తీర్చే అవకాశం లేక కుటుంబమంతా ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతోందో పోలీసులు దర్యాప్తులు చేస్తున్నారు. అసలు ఇంత జరిగినా పోలీసులను ఎందుకు బాధితులు ఆశ్రయించడం లేదన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి. సైబర్ మోసాలు, బెట్టింగ్‌ల్లో దురాశ ఉన్నచోటే ఎదురుదెబ్బ తగులుతుంది. డబ్బులకు ఆశపడి స్తోమతకు మించి డబ్బులు పెడుతూ భారీగా మోసపోతున్నారు. రూ. 10 వేలు అయితే అదృష్టం కలిసి వస్తుందని రూ. లక్ష బెట్టింగ్ కడుతున్నారు. ఈ మధ్యకాలంలో చాలామంది యువకులు కష్టపడి పనిచేసి డబ్బులు సంపాదించడం కన్నా అడ్డదారులు తొక్కడం లేదా బెట్టింగ్‌ద్వారా డబ్బులను సంపాదించేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇందులో విజయం సాధిస్తే సరి. లేకపోతే చివరకు వారి జీవితాలే అర్ధంతరంగా ముగిసిపోతున్నాయి.ఉదాహరణకు ఖమ్మం ఖానాపురం హవేలీకి చెందిన ఓ యువకుడు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నా, ఆన్‌లైన్, ఆఫ్‌లైన బానిసై రూ. 20 లక్షల వరకు అప్పులు చేశాడు. తండ్రి సుమారు రూ. 5 లక్షల వరకు అప్పు తీర్చినా, మిగతా అప్పులు తీర్చాలని ఒత్తిళ్లు రావడంతో భరించలేక ఫిబ్రవరి 17 వతేదీ అర్ధరాత్రి ఇంట్లో ఉరేసుకుని చనిపోయాడు. కామారెడ్డిలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ. 80 లక్షలకు పైగా కోల్పోయి, అప్పుల బాధలో మునిగిపోయిన సాఫ్ట్‌వేర్‌ఉద్యోగి చివరికి ఫిబ్రవరి 18న ఆత్మహత్య చేసుకున్నాడు. గత ఏడాది అక్టోబరులో తెలంగాణ నిజామాబాద్ జిల్లాలో ఆన్‌లైన్ జూదం కోసం కొడుకు చేసిన రూ. 30 లక్షల అప్పులు తీర్చలేకపోవడంతో తల్లిదండ్రులతోపాటు కుమారుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గత ఏడాది రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బు పోగొట్టుకుని 25 ఏళ్ల వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండవుతాపురం గ్రామానికి చెందిన 25 ఏళ్ల యువకుడు పబ్జి గేమ్ ద్వారా, ఆన్‌లైన్ గేమ్ ద్వారా మూడు లక్షలు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.వర్ధన్నపేట మండలంలో గత ఏడాది రెండు నెలల వ్యవధిలోనే ఇద్దరు యువకులు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలైపోవడం దయనీయం. ఇలాంటి విషాదాంత సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. దేశంలో 1867లో పబ్లిక్ గాంబ్లింగ్ యాక్ట్ వచ్చింది. దీని ప్రకారం పోలీసులు చర్యలు తీసుకోవచ్చు. అయితే ఈ చట్టంలో గాంబ్లింగ్ నిర్వచనంపై గందరగోళం నెలకొంది. ఇందులో గేమ్ ఆఫ్ స్కిల్, గేమ్ ఆఫ్ ఛాన్స్ అనే నిర్వచనాలు వేర్వేరుగా ఉన్నాయి. గేమ్ ఆఫ్ స్కిల్ పరిధి లోకి చదరంగం వంటి వ్యూహాత్మకమైన, మేధాశక్తి సామర్ధంతో కూడిన క్రీడలు వస్తాయి. దీనికి విరుద్ధంగా డైస్ లేదా లాటరీలు, పూర్తిగా అదృష్టంపై ఆధారపడేవి గేమ్స్ ఆఫ్ ఛాన్స్ కేటగిరిలోకి వస్తాయి. నైపుణ్యానికి, అదృష్టానికి మధ్య రేఖ అస్పష్టంగా ఉంది. ఈ సంక్లిష్టతను అనుకూలంగా మార్చుకుని ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గాంబ్లింగ్ దేశంలో చాలా వేగంగా విస్తరిస్తోంది. ఇవన్నీ స్కిల్ గేమ్స్ కిందనే పరిగణించడం పరిపాటి అయింది.చాలా కేసుల్లో ఈ కంపెనీలకు వెనుక చైనా పెట్టుబడుల మద్దతు ఉంటోంది. ఈ విధంగా విదేశీ నిధుల బానిసత్వం మన యావత్ భారతదేశాన్ని చుట్టివేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఈనాటి ఆన్‌లైన్ గాంబ్లింగ్‌ను సమర్ధంగా నియంత్రించగలిగేలా చట్టాలను రూపొందించవలసి ఉంది. బెట్టింగ్‌కు డబ్బు ఖర్చుపెట్టడాన్ని అడ్డుకోవాలి. అయితే ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా తీసుకోవడం లేదు. ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా వచ్చే ఆదాయంపై ప్రభుత్వం టాక్సులు విధించడం ద్వారా దీని మార్గాన్ని చట్టబద్ధత చేస్తోంది. కేవలం ఆదాయం తెచ్చే పరిశ్రమగా చూస్తూ ఉండకుండా విధానకర్తలు దీని చీకటి కోణాన్ని కూడా పరిశీలించాలి. డ్రగ్స్ కన్నా గాంబ్లింగ్ అన్నది అధ్వాన మైన వ్యవసనమని మహాత్మా గాంధీ ప్రబోధించారు. ఎందుకంటే గాంబ్లింగ్ వల్ల వచ్చే హాని శాశ్వతం. ఇది కుటుంబాన్ని సమాజాన్ని గుల్లచేస్తుంది. నేడు ఈ సామాజిక రుగ్మత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ల ద్వారా అందంగా ప్రత్యక్షమవుతోంది. దీన్ని ఎలాగైనా మనం నియంత్రించక తప్పదు.

# కొడిగడుతున్న బాల్యం



%భావితరానికి పునాదిరాయిగా ఉండాల్సిన బాల్యం దుర్భరమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. గడపదాటిన బాల్యం వీధుల్లో మురికివాడల్లో దినమొక గండంగా జీవనం సాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 15 కోట్లు, దేశవ్యాప్తంగా 20 లక్షల మంది పిల్లలు వీధుల్లో జీవనం సాగిస్తున్నట్లు అంచనా. వీరంతా రైల్వే ప్లాట్‌ఫామ్‌లు, బస్‌స్టాండ్‌లు, మురికివాడలు, ఫుట్‌పాత్‌లపై నివసిస్తున్నారు. చెత్త ఏరుకోవడం, చిన్నాచితక ఫుట్‌పాత్ పనులు చేయడం వీరికి అత్యంత సాధారణ జీవనోపాధిగా మారింది. 72 % మంది పిల్లలు ఆరేళ్ల పైబడి ఉండి, బాల కార్మికులుగా కొనసాగుతున్నారు. అశుభ్ర వాతావరణంలో జీవనం సాగిస్తుండటంతో తరచుగా అనారోగ్యానికి గురవుతుండటం, ఆకలిని ఎదుర్కొంటూ పోషకాహార లోపంతోఉంటున్నారు.

న్యూఢిల్లీ, కోల్‌కతా, ముంబై వంటి నగరాల్లోని వీధులు మురికివాడలు ఇందుకు అద్దంపడుతున్నాయి. వ్యూహాత్మక కారణాలవల్ల తమ కుటుంబాలను, ఇళ్లను విడిచి వీధుల్లోకి చేరుతున్నారు. కుటుంబ సమస్యలతో 39.1%, పేదరికం కారణంగా 20.9%, నగరాన్ని చూడాలని వచ్చి తప్పిపోయినవారు 3.6% మంది పిల్లలు వీధిబాలలుగా గుర్తించినట్లు పలు సర్వేలు వెల్లడించాయి. మన రాష్ట్రంలో సుమారు 34,037 మంది వీధిబాలలను మహిళా శిశు సంక్షేమశాఖ, పోలీసు, ఇతర శాఖల సమన్వయంతో గుర్తించారు. చదువుకోవాల్సిన వయసులో భిక్షాటన, వీధుల్లో వస్తువులు అమ్ముకోవడం, రోడ్ల పక్కన దుకాణాల్లో పనిచేయడం, కూలిపని, మోటార్ మెకానిక్ షెడ్లుల్లో, హెూటల్స్ ఉపాధి మార్గాలుగా ఉన్నాయి.జీవన సంగ్రామ ప్రాంగణంలో అలుపెరగని సమరం సాగిస్తున్న వీధి బాలల మనసులు తడితే ఎన్నెన్నో కథలు.. మరెన్నెన్నో విషాదగాథలు. తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు నోచుకోలేక విధివంచితులుగా మిగిలినవారు, కన్నతల్లి మరణిస్తే రెండో పెళ్ళిచేసుకున్న తండ్రిపై ద్వేషంతో విశాల ప్రపంచంలోకి అడుగుపెట్టినవారు, తల్లెవరో, తండ్రెవరో తెలియని దయనీయ స్థితిలో గాలికీ, ధూళికీ పెరుగుతున్న అభాగ్యజీవులు.. ఇలా ఎందరో పిల్లలు సరైన దిశాదర్శనం లేక మొగ్గలోనే వాడిపోతున్న జీవితాలకు సంకేతాలుగా మిగిలిపోతున్నారు. మన దేశంలో ప్రతి 18 మంది పిల్లల్లో ఒకరు కార్మికుడని గణాంక వివరాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లోని 28% మంది పిల్లలు విద్యాబుద్ధులకు నోచుకోవడం లేదు.

కొవిడ్ కారణంగా 'లాక్ డౌన్'లో ఉన్న సమయంలో వీరి పరిస్థితి మరింత అధ్వానంగా ఉండింది. ఈ దశలో అందరూ కేంద్ర ప్రభుత్వంవైపు ఆశగా చూసినప్పటికీ, 'అసలు వాళ్ళంతా ఏ రాష్ట్రాలవారు, వాళ్ళు ఎక్కడికి వలస వెళ్లి ఏమి చేస్తున్నారు, గణాంకాలు ఏవీ తమ వద్ద లేవు' అని ప్రభుత్వం పార్లమెంట్‌లోనే తన నిస్సహాయతను వ్యక్తం చేసింది. దీంతో ఆ పిల్లల ఉనికి ప్రశ్నార్థకంగా మారడం, చాలా మంది మరణించడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అదలావుండగా, వీధిబాలలు వీరి నిస్సహాయత చవకైన కూలీలుగా మారి కొంతమందికి లబ్ధి చేకూర్చుతోంది. వీధిబాలల సంరక్షణ, భద్రత, పునరావాసం కోసం జాతీయ బాలల హక్కుల సంరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) రూపొందించిన ప్రామాణిక విధివిధానాలను అమలు చేయాలని, బాలస్వరాజ్ పోర్టల్‌లలో నమోదైన పిల్లలను రక్షించడానికి, పునరావాసం కల్పించడానికి చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టు కూడా ఆదేశించింది.వీధి బాలలను ఆశ్రయ కేంద్రాలకు తరలిచడంకన్నా వారి కుటుంబాలతో కలిపేందుకు ప్రయత్నించాలని, వారికి అవసరమైన సంరక్షణ, భద్రతను అందజేయాలంటూ నిబంధనలు సూచిస్తున్నప్పటికీ ఆయా రాష్ట్రాలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు తదితర వర్గాల మధ్య సమన్వయం లేకపోవడంతో వీధి బాలల జీవితం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుగా మారింది. ఏ రోజుకు ఆ రోజు పనిచేస్తేనే గానీ కడుపు నిండని వీధి బాలలు చెత్త ఏరుకోవడం, భిక్షాటన, కూడళ్ల వద్ద వస్తువులు అమ్మడం వంటి ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారు. మరి కొంతమంది దళారుల ఉచ్చులో చిక్కుకుని మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలను దొంగచాటుగా విక్రయిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.విధి నిర్వహణలో భాగంగా శక్తినిమించిన పనులు చేయడంతో గాయాల పాలవడం, అనారోగ్యం వంటి సమస్యలు తరచుగా తలెత్తుతున్నాయి. దీనికితోడు అపరిశు భ్రతమైన వాతావరణంలో జీవనం సాగిస్తుండడంతో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు. చాలా మంది పిల్లలకు జనన, కుల, కుటుంబ ఆదాయ ధ్రువీకరణ గుర్తింపు వంటి పత్రాలు లేకపోవడంతో విద్య, సాంఘిక సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. ఈమేరకు ప్రభుత్వం పలు విధానాలు రూపొందించినప్పటికీ వీటిపై ఈ పిల్లలకు అవగాహన లేకపోవడంతో వాటిని అందుకోలేకపోతున్నారు.

ఇంటికి, తల్లిదండ్రులకు దూరమైన పిల్లల జీవితం దాదాపుగా వీధుల్లోనే ముగుస్తుండటం బాధాకరమైన విషయం. మురికివాడల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో 'భిన్నత్వంలో ఏకత్వం' అనే నినాదంతో ముందుకు వచ్చిన ప్రభుత్వాలు, సురక్షితమైన సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో విఫలమయ్యాయి.దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వలసల సంఖ్య రెట్టింపైంది. చట్టవిరుద్ధంగా ఆక్రమించబడిన ప్రభుత్వ భూములు, ఫుట్‌పాత్‌లపై గుడిసెలు వేసుకుని జీవిస్తున్న కుటుంబాల సంఖ్య పెరిగింది. దీంతో మురికివాడలు పెరిగిపోయాయి. దోపిడీ, భిక్షాటన, మాదకద్రవ్యాల విక్రయం వంటి కార్యకలాపాలు కుటుంబాలకు ఆర్థికసాయంగా నిలుస్తోంది.

ఈ ప్రమాదకర ఉపాధిమార్గాలు పిల్లల్లో నేరపూరిత మనస్తత్వాన్ని పెంచుతున్నాయి. క్రమంగా లైంగిక హింసకు బాధితులుగా మారుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి 'బేటీ బచావో బేటీ పడావో' వంటి విధానాలను జువెనైల్ చట్టం వంటి చట్టపరమైన రక్షణలతో అనుసంధానించడం అవసరం. మురికివాడ ప్రాంతాలకు అనుగుణంగా ఈ విధానాల పరిధిని విస్తరించాలి. మురికివాడల పిల్లలజీవితాలను మార్చడం ద్వారా నిజమైన, దీర్ఘకాలిక మార్పును ఆశించవచ్చు. మురికివాడల పిల్లలను పోషకాహార లోపం, దోపిడీల బారినుంచి రక్షింపబడాలి. స్థిరమైన సామాజిక మార్పుకోసం అట్టడుగువర్గాల మద్దతు ఎంతో అవసరం. పిల్లల రక్షణకోసం వ్యక్తులు, సంస్థలు ముందుకు రావాలి.

# ఉపాధి కల్పనపై ఉత్తుత్తి హామీలు

%అసత్యాలను పదే పదే వల్లెవేస్తే అవే వాస్తవాలవుతాయనే భ్రమల్లో ప్రతిపక్షాలున్నాయి. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందనే అభద్రతా భావంతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదంటూ నిరాధార అవాస్తవ ఆరోపణలతో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రభుత్వంపై అభాండాలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటీ నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేని ఈ పార్టీలు కలిసికట్టుగా కుట్రలు పన్నుతున్నాయి. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తమ సంక్షేమానికి పాటుపడేది ఎవరో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు. సబ్బండ వర్గాలు పోరాడి సాధించుకున్న తెలంగాణకు పదేళ్ల బిఆర్‌స్ పాలనలో, కేంద్రంలో పదకొండేళ్ల బిజెపి పాలనలో తీవ్రఅన్యాయమే జరిగింది. రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం నుండి తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నిధులు, హక్కులపై బిజెపి ప్రభుత్వం వివక్ష చూపించినా పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ స్వార్థ రాజకీయ ప్రయోజనాలతో చోద్యంచూస్తూ కాలం గడిపింది. బిఆర్ఎస్ హయాంలో పాడిందే పాట, ఆడిందే ఆటగా కేంద్రంలోని బిజెపి తెలంగాణకు అన్యాయం చేయగా, ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై కేంద్రాన్ని నిలదీస్తుంటే ఈ పార్టీలు తట్టుకోలేక ప్రభుత్వంపై అవాస్తవాలతో ఎదురుదాడి చేస్తున్నాయి. తెలంగాణ అభివృద్ధికోసం కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంప్రదించడం లేదని ఒకపక్క బిజెపి విమర్శిస్తుంటే, సిఎం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని మరోపక్క బిఆర్ఎస్ ఆరోపిస్తుంది. ప్రధాని నరేంద్ర మోడీని కలవకపోతే ఒకరు, కలిస్తే మరొకరు విమర్శించడం వారి అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం.తెలంగాణ హక్కుల సాధనకోసం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని నిలదీస్తుంటే రాష్ట్ర బిజెపి నేతలు ఇక్కడ భుజాలు తడుముకుంటున్నారు. రాష్ట్ర విభజన హామీలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కు, నవోదయ స్కూళ్లు, ఐఐఎం మొదలుగు వాటి గురించి ఎన్నిసార్లు కోరినా స్పందన లేదు. రాష్ట్ర నుండి ఒత్తిడి రావడంతో త్వరలో ఆర్ఆర్ఆర్‌కు మోడీ శంకుస్థాపన చేస్తారని బిజెపి నేతలు ప్రకటనలు చేయడం సంతోషకరం. రాష్ట్రానికి సంబంధించిన 28 ప్రధానమైన ప్రాజెక్టులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రేడియల్ రోడ్డు, మెట్రో రెండో దశ, హైదరాబాద్, వరంగల్ నగరాల్లో డ్రెయినేజీ వ్యవస్థ పనులు, హైదరాబాద్ బందర్ హైవే పనులు, మూసీ రివర్ ఫ్రంట్, గోదావరి మూసీ లింకు, పవర్ గ్రిడ్ పనులున్నాయి. విభజన హామీల్లో భాగంగా పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని కోరితే సాంకేతిక కారణాలు చూపుతూ ప్రభుత్వం పరిశీలనలో లేదని రాజ్యసభలో తెలపడం రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్న వివక్షకు నిదర్శనం. న్యాయంగా రావాల్సిన నిధుల గురించి ప్రశ్నిస్తే మమ్మల్ని అడిగి హామీలిచ్చారా అంటూ ఎదురు ప్రశ్నించడం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికే చెల్లింది. దేశం లో ఒక పార్టీ మరో పార్టీని అడిగి హామీలిస్తుందా..? బిజెపి ఇతర రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీలను అడిగి హామీలిస్తుందా..? రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వానికి వెళ్తున్న పన్నుల్లో తెలంగాణలకు న్యాయంగా దక్కాల్సిన వాటా కోరుతున్నాం. విభజన హామీలను డిమాండ్ చేస్తున్నాం. అంతేకానీ కేంద్రం రాష్ట్రానికి ఇచ్చేది భిక్షకాదని బిజెపి నేతలు గ్రహించాలి. విశ్వనగరంగా రూపొందుతున్న గ్రేటర్ హైదరాబాద్‌లో మెట్రో ప్రాజెక్టు, మూసీ సుందరీకరణ కోసం కేంద్రం నుండి నిధులు రాబట్టాల్సిన రాష్ట్ర బిజెపి నేతలు కాంగ్రెస్‌పై ఎదురుదాడి చేయడం తెలంగాణ అభివృద్ధిపై వారికున్న చిత్తశుద్ధి తెలియజేస్తుంది. కేంద్రంలోని బిజెపి తమ హామీలను నెరవేర్చదు కానీ, రాష్ట్ర ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదని విమర్శించడం విడ్డూరం. పదేళ్లు తెలంగాణను పాలించి రాష్ట్రాన్ని దివాళా తీయించిన బిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ 15 నెలల్లో చేసిన అభివృద్ధిని తట్టుకోలేక అల్లకల్లోలం అంటూ రాద్ధాంతం చేస్తోంది. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి రాకుండా బాధ్యతారాహిత్యంగా ఉండే కెసిఆర్ అడపాదడపా ఫాంహౌస్ బయటకు వస్తూ ఏదో ఒక ప్రకటన చేస్తూ హడావుడి చేయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాలను ఏనాడు పట్టించుకోరు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళాశక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం, ఉచిత బస్సు ప్రయాణంతో రోజూ 30 లక్షల మంది మహిళలకు, గ్యాస్ సబ్సిడీతో 40 లక్షల కుటుంబాలకు, ఉచిత విద్యుత్‌తో 50 లక్షల కుటుంబాలకు, ఆరోగ్యశ్రీ పెంపుతో నిరుపేదలకు ప్రయోజనం కలుగుతున్నా ఇవి అభివృద్ధిగా, హామీలను నెరవేర్చినట్టుగా ప్రతిపక్షాలకు కనిపించడం లేదు. రైతు రుణమాఫీతో 22.50 లక్షల మంది ప్రయోజనం పొందారు. గతంలో రైతుబంధు రూ. 10 వేలు ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ రైతు భరోసా కింద రూ. 12 వేలు ఇస్తుంది. 4 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 40 లక్షల మందికి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నా ప్రతిపక్షాలు వాటిని కప్పిపుచ్చుతూ హామీలను నెరవేర్చలేదని అసత్యాలను ప్రచారం చేస్తున్నాయి. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన కెసిఆర్ తమ కుటుంబసభ్యులకే రాజకీయ ఉపాధి ఇచ్చుకున్నారు కానీ, యువతను పట్టించుకోలేదు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఏడాదిలోనే 55 వేలకు పైగా నియామకాలు చేపట్టి రికార్డు సృష్టిస్తే ప్రతిపక్షాలు అరిగిపోయిన రికార్డులా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయి. రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్న వివక్షపై ప్రతిపక్షాలు ఏనాడు నోరువిప్పవు. తమ పదేళ్ల పాలనలో స్వార్థ రాజకీయాలకోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో లాలూచీపడి %ఓ%న కెసిఆర్ ఇప్పుడూ అదే పంథాను కొనసాగిస్తున్నారు. గతంలో తెరవెనుకయితే, ఇప్పుడు బహిరంగంగానే బిజెపికి చేదోడుగా ఉంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తే బిఆర్ఎస్, బిజెపి నేతలు గైర్హాజరు కావడం వారి బాధ్యతారాహిత్యాన్ని తెలియజేయడమే కాకుండా ఆ రెండు పార్టీలు ఒక్కటేనని మరోసారి నిరూపితమైంది. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోయాక జరిగిన పార్లమెంట్, ఎంఎల్‌సి ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయనేది బహిరంగ రహస్యమే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి చరిత్ర సృష్టించడమే కాక, రాబోయే స్థానిక ఎన్నికల్లో 42% టికెట్లు బిసిలకు ఇస్తుందని పార్టీ ఇప్పటికే ప్రకటించినా, బిఆర్ఎస్, బిజెపిలు దీనిపై తమ వైఖరిని తెలపకుండా కూడబలుకుకొని కులగణన ప్రక్రియే తప్పంటూ నిరాధార ఆరోపణలకు దిగుతున్నాయి. రాష్ట్ర అభివృద్ధికి, రాజకీయాలను ముడిపెడుతూ బిఆర్ఎస్ తీరుతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. గతంలో కెసిఆర్ పలు సందర్భాల్లో ప్రధాన మంత్రి మోడీ రాష్ట్రానికి వస్తే ప్రోటోకాల్ పాటించలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి భేషజాలకుపోకుండా రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం కేంద్రంతో సయోధ్యగా ఉంటూనే, రాష్ట్ర ప్రయోనాలకు భంగం కలిగితేమాత్రం వెనుకంజ వేయకుండా ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులతోపాటు కులగణన, బిసిలకు 42% రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్రానికి అన్యాయం, యూనివర్సిటీలపై కేంద్రం పెత్తనం మొదలగు అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో తలపడడానికి కాంగ్రెస్ పోరుబాట పడుతోంది. ఈ పోరాటాలపై కాంగ్రెస్‌తో బిఆర్ఎస్ కలిసి వస్తుందా..? లేదా స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతుందా..? అనేది ఆ పార్టీ తేల్చుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ బిసిలకు స్థానిక ఎన్నికల్లో, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్లపై, ఎస్‌సి వర్గీకరణపై చట్టసభల్లో ప్రత్యేక చర్చపెట్టి తీర్మానంచేసి కేంద్రానికి పంపనుంది. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే ఈ తీర్మానాలను కేంద్రం కూడా ఆమోదించేలా బిజెపి, బిఆర్ఎస్ కృషి చేయాలి. దీనిపై కుట్రలకు తెరలేపితే బడుగు బలహీనవర్గాల పక్షాన కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంతో తలపడడం ఖాయం. మొన్నటి ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మహిళను ఎంపిక చేయడమే కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో తేలియజేస్తున్నది. మరోవైపు చాలాకాలం తర్వాత కెసిఆర్ బడ్జెట్ సమావేశాల కోసం శాసనసభకు రావడం సంతోషం. ఆయన ఈ సమావేశాల్లో ప్రజాభివృద్ధి కోసం ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇస్తారని ఆశిద్దాం. చింత చచ్చినా పులుపు చావదన్నట్టు కెటిఆర్‌లో అధికారం పోయినా అహంకారం మాత్రం తగ్గలేదు. అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగాన్ని ఆయన కాంగ్రెస్ కార్యకర్త ప్రెస్‌మీట్‌లా ఉందని గవర్నర్‌ను అవమానించడం దురదృష్టకరం.

# సత్యశోధకుడు, జనోద్ధారకుడు పూలే



గౌతమ బుద్ధుడు తరువాత భారత దేశంలో జ్యోతిభా పూలే, డా. బిఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు సమన్యాయం కోసం పోరాడారు. గాంధీజీ కంటే ముందే మహాత్మగా పిలువబడ్డ జ్యోతిభా పూలే, అంబేద్కర్ వంటి మహనీయునికి స్ఫూర్తిగా నిలవడం విశేషం. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతి రావ్ గోవిందరావ్ పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827, ఏప్రిల్ 11న జన్మించారు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవారు. కాలక్రమేణా పీష్వా పరిపాలనా కాలంలో పూల వ్యాపారం చేయడంతో వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. ఏడాది వయస్సులోనే జ్యోతిరావు తల్లి తనువు చాలించింది.ఏడు సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించారు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయం గా ఉండేవారు. కొద్దికాలం మాత్రమే పాఠశాలకు వెళ్ళినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెరిగింది. ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడం వల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులుగా మిగిలేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేది కాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించారు. 1864లో 'బాలహత్య ప్రతిబంధక్ గృహ' స్థాపించి, వితంతువులైన స్త్రీలకు, గర్భిణీలకు అండగా నిలిచారు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారి. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి పూలే దత్తత తీసుకున్నారు.1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించారు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారత దేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆ మహనీయునికి సమర్పించాలని నిర్ణయించుకొన్న గౌరవ కానుక మహాత్మ పూలే రచించిన మహత్తర గ్రంథం 'గులాంగిరి'.సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతి కోసం చేసిన కృషికి పూలేకు ఆనాటి సంఘ సంస్కర్త విఠల్ రావు కృష్ణాజీ వండేకర్ 'మహాత్మ' బిరుదు ఇచ్చారు. అంటరానితనం, వితంతు వివాహాల నిషేధం వంటి సాంఘిక అసమానతలను రూపుమాపిన జనోద్ధారకుడు పూలే. నిరంతరం సమ సమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ పూలే కొంత కాలం దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ 1890, నవంబరు 28న కన్నుమూశారు. పూలే తన సతీమణి దేశంలో తొలి ఉపాధ్యాయురాలైన సావిత్రి బాయి పూలేతో కలిసి పలు సాంఘిక ఉద్యమాలు చేశారు.

# వాయు కాలుష్య కట్టడిలో వైఫల్యం



పెరుగుతున్న కాలుష్యాన్ని కట్టడి చేయడానికి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సిఎపి)ను ప్రారంభించినా, గత ఐదేళ్లలో అనుకున్న ఫలితాలు సాధించలేదు. తక్కువ కాలుష్యం కలిగిన నగరాలకు ఈ పథకం కింద నిధులు భారీగా కేటాయించారు. ఈ కార్యక్రమం లక్ష్యం రోడ్డు దుమ్మును నివారించడం. అంతేతప్ప ప్రస్తుతం పీడిస్తున్న వాయు కాలుష్యం తదితర ఇతర కాలుష్యాల నివారణ ప్రసక్తి ఇందులో చేర్చలేదు. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ ఈ ఎన్‌సిఎపి ని ప్రారంభించింది. 2024 నాటికి కాలుష్య రేణువుల పిఎం 2.5, పిఎం 10 స్థాయిలను 2024 నాటికి 20 నుంచి 30 శాతం వరకు తగ్గించాలన్నదే ఈ పథకం లక్ష్యంగా నిర్దేశించారు. అయితే ఈ లక్ష్యాన్ని 2025 వరకు పొడిగించారు.దేశంలో వాయు నాణ్యత సూచిక 8 కాలుష్య కారకాలతో రూపొందించబడింది. అవి పిఎం 10, పిఎం 2.5, ఎన్ఒ 2, ఎస్ఒ 2, కార్బన్ మోనాక్సైడ్ (సిఒ.03), ఎన్‌హెచ్3, పిబి తదితర కాలుష్య కారకాలను పేర్కొన్నారు. వాయు కాలుష్య ప్రధాన భాగాలు గాలిలో ఉండే పిఎం 2.5, పిఎం 10 కణాలు. ఈ కణాల స్థాయి గాలిలో పెరిగినప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతుంది. వాయు నాణ్యత సూచిక 050 మధ్య ఉంటే అది మంచిగానే పరిగణిస్తారు. అలాగే 51100 మధ్య ఉంటే సంతృప్తికరంగా పరిగణిస్తారు. 101200 మధ్య ఉంటే మధ్యస్తంగా పరిగణిస్తారు. 201300 కొంత ప్రమాదకరంగా, 301400 ఉంటే మరీ ఎక్కువగా, 401500 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే పరిస్థితి తీవ్రంగా పరిగణిస్తారు. ఢిల్లీలో గాలి నాణ్యత కొన్ని సార్లు 500 దాటుతుంది.పిఎం అంటే ఘన, ద్రవ కాలుష్య అణువులు గాలిలో తేలియాడుతుండడం. పిఎం 10 స్థాయి అంటే ఘనపు మీటర్‌కు 60 మైక్రోగ్రాములు కన్నా ఎక్కువగా ఉండడం. ఇలా ఉంటే గాలి నాణ్యత బాగా క్షీణించిందని అర్థం. ఈ నేపథ్యంలో ఎన్‌సిఎపి కింద 2019 నుంచి 2024 మధ్య కాలంలో వివిధ రాష్ట్రాలకు రూ. 10,595 కోట్లు కేటాయించారు. మొత్తం 131 నగరాలను లక్ష్యంగా చేశారు. ఈ కేటాయింపులో రూ. 65.3 శాతం అంటే రూ. 6922 కోట్లు వినియోగమయ్యాయి. అయినా సరే గత ఐదేళ్ల సరాసరి పర్టిక్యులేట్ మాటర్ 10 (పిఎం 10) ఇంకా సురక్షిత పరిధి 60ని మించి విస్తరించింది. ఆయా నగరాల్లో కాలుష్య కట్టడికి నిధుల వినియోగం సరిగ్గా జరగలేదు. నగరాల్లో టాప్ మూడు ముంబై రూ. 938 కోట్లు, కోల్‌కతా రూ. 846 కోట్లు, హైదరాబాద్ రూ. 551.05 కోట్లు, అత్యధికంగా నిధులు అందుకున్నాయి. క్రమంగా ఈ నగరాలు 60.2 శాతం, 79.6 శాతం, 73.8 శాతం, నిధులు వ్యయం చేశాయి.ఈ నగరాల ఐదేళ్ల వార్షిక సరాసరి పిఎం 10 స్థాయిలు ఘనపు మీటర్ గాలిలో క్రమంగా 104, 99, 85 మైక్రోగ్రాముల వంతున ఉన్నాయి. ఫరీదాబాద్‌కు రూ.73 కోట్లు, ఘజయాబాద్‌కు రూ. 136 కోట్లు, ఢిల్లీకి రూ. 42 కోట్లు నిధులు అందాయి. ఈ నగరాలు క్రమంగా 38.9 శాతం, 97.8 శాతం, 29.5 శాతం వంతున ఖర్చు చేశాయి. ఇంతేకాకుండా 131 నగరాల్లో పిఎం 10 స్థాయిలు సరాసరిన 210, 204, 200 వంతున కొనసాగుతున్నాయి. దీన్ని బట్టి వాయు నాణ్యతను కట్టడి చేయడం పెద్ద సవాలుగానే ఉంటోందని తెలుస్తోంది. అయితే నగరాలకు కేటాయించిన ఈ నిధులు చాలా వరకు 64 శాతం వంతున రోడ్డు దుమ్మును నివారించడానికే వినియోగించినట్టు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ 2024 జులై నివేదిక వెల్లడించింది. బయోమాస్ (పంట వ్యర్థాలు వంటివి) దహనాల నివారణకు 14.51శాతం, వాహనాల రంగానికి రూ. 12.63 శాతం, భవనాల కోసం రూ. 6 శాతం, 0.61 శాతం పారిశ్రామిక రంగానికి వెచ్చించారు.ఉత్తరాది ప్రాంతాల్లో పంట మార్పిడి విధానాల వంటివి పంట వ్యర్థాలను మండించడాన్ని కొంతవరకు తగ్గించగలుగుతాయని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ చైర్ ప్రొఫెసర్ గుఫ్రాన్‌బేగ్ సూచించారు. పారిశ్రామిక కాలుష్యం నియంత్రణకు పర్యవేక్షక వ్యవస్థ, విధానపరమైన నిబంధనలు, ప్రమాణాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. రిజిస్టర్ కాని చిన్నతరహా పరిశ్రమలు నిబంధనలు పాటించడంలో విఫలమవుతున్నాయి. అంతేకాదు భారీ పరిశ్రమలు కూడా కాలుష్య నివారణ నిబంధనలు పాటించి తగిన చర్యలు తీసుకోవడం అవసరం అని నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచం లోని అత్యంత కాలుష్య ఐదు నగరాల్లో నాలుగు దక్షిణాసియాలో ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. అవి లాహోర్, ఢిల్లీ, ముంబై, ఢాకా. ఈ నగరాల పొలిమేరల్లోని పొలాల్లో ధాన్యాన్ని వేరు చేసిన తరువాత మిగిలిపోయిన గడ్డి వంటి వ్యర్థాలను తగులబెడుతుండడం వాయు కాలుష్య తీవ్రం కావడానికి దోహదమవుతోంది.ఈ వ్యర్థాల మంట నుంచి వచ్చే పొగమసి గాలి సాంద్రతలో 40% వరకు పేరుకుపోతోంది. దీంతో గాలిచలన వేగం తగ్గి వర్షానికి కూడా ఆటంకం ఏర్పడుతోంది. గత నవంబర్‌లో పంట వ్యర్థాల దహనాలు ఢిల్లీని ఎంత ఉక్కిరిబిక్కిరి చేశాయో మనకు తెలిసిందే. పంజాబ్, హర్యానా, సహా ఉత్తరాది రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం నిరాఘాటంగా సాగుతోంది. ఈ పంట దహనాలతో పాటు దీపావళి బాణసంచా కాల్పులతో ఢిల్లీతో సహా మొత్తం ఏడు నగరాల్లో కాలుష్య స్థాయి ఘనపు మీటర్‌కు 500 మైక్రోగ్రాముల స్థాయిని దాటేసింది. ఇదిలా ఉండగా ఢిల్లీలో మంగళవారం ఉదయం కాలుష్య స్థాయి 401 నుంచి 450 వరకు తీవ్ర కేటగిరీకి చేరుకుంది. అంతకు ముందు సోమవారం 294 స్థాయి రికార్డు అయింది. గత కొన్ని నెలలుగా ఢిల్లీ వంటి ఉత్తరాది నగరాల్లో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో వెంటాడుతుండడం ప్రజారోగ్యంపై విపరీత ప్రభావం చూపిస్తోంది.

# సిసిఐ ద్వారా పత్తికి మంచి గిట్టుబాటు ధర














## - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ:** పత్తి రైతులకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డి పల్లి పరిధిలోని శ్రీ హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు ప్రక్రియను చేపట్టగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ద

ఈ సందర్భంగా కొనుగోలుకు వచ్చిన, రానున్న పత్తి గురించిన వివరాలతో పాటు క్వింటాకు సీసీఐ అందిస్తున్న ధర, రైతుల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారని, అమ్మిన పత్తికి ఏ విధంగా డబ్బులను చెల్లిస్తున్నారని, పత్తిలో తేమశాతం గురించిన వివరాలను సీసీఐతో పాటు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పత్తి రైతుల వివరాలను నమోదు చేస్తున్న సీసీఐ డేటాను కలెక్టర్ పరిశీలించారు.

మిల్లు ఆవరణలో ఉన్న పత్తితోపాటు కొనుగోలు అనంతరం తయారుచేసిన బేళ్లను కలెక్టర్ పరిశీలించారు. పలువురు పత్తి రైతులతో కలెక్టర్ మాట్లాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలుకు సంబంధించి నాలుగు జిన్నింగ్ మిల్లులున్నాయన్నారు. వాటిలో హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ ఒకటని తెలిపారు. ఈ మిల్లు ద్వారా దాదాపు 665 మంది పత్తి రైతులు 12 వేల క్వింటాల పత్తిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 24 వేల క్వింటాల పత్తిని కొనుగోలు చేసినట్లు చెప్పారు.

పత్తి విక్రయించిన రైతులకు సీసీఐ ద్వారా దాదాపు రూ. 20 కోట్లను అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మిగతా పత్తి రైతులు పండించిన తమ పత్తిని విక్రయించేందుకు తీసుకురావాలని, ప్రైవేటు కంటే సీసీఐ మంచి గిట్టుబాటు ధరను పత్తికి ఇస్తుందన్నారు. రైతులు సీసీఐ ద్వారా పత్తిని విక్రయించుకొని పేమెంట్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, సీసీఐ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి హనుమకొండ వారిచే జారీ చేయడమైనది

# ఈ ఫుడ్స్ మీ శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ మంచులా కరిగిస్తాయి..

నేటి జీవనశైలి, తప్పుడు ఆహారం మన ఆరోగ్యంపై చాలా ప్రభావం చూపుతున్నాయి. అధిక కొలెస్ట్రాల్ అనేది చాలా మందిని వేధిస్తున్న సమస్య. జంక్ ఫుడ్ తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ తోపాటు పలు అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా అనారోగ్యకరమైన ఆహారం గుండె ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవడం తప్పనిసరని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కన్సల్టెంట్ పోషకాహార నిపుణుడు రూపాలి దత్తా, "అధిక కొలెస్ట్రాల్‌ను నివారించడానికి మంచి ఆహారం, క్రమమైన వ్యాయామం, శరీర బరువు, ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకమని తెలిపారు. , కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించగల ఐదు ఆకర్షణీయమైన ఆహారాల కలయిక గురించి పేర్కొన్నారు.అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు, ముఖ్యంగా పెరిగిన %ాణూ% లేదా "చెడు" కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యానికి ముప్పును కలిగిస్తాయి. హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే అవకాశాలను గణనీయంగా పెంచుతాయి. %ాణూ% కొలెస్ట్రాల్ ధమనులలో పేరుకుపోతుంది, రక్త నాళాలను ఇరుకైన, గట్టిపడే ఫలకాలను ఏర్పరుస్తుంది. కాలక్రమేణా, ఇది గుండెపోటులు, స్ట్రోకులు మరియు కొరోనరీ ఆర్టరీ వ్యాధి వంటి వివిధ హృదయనాళ పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. శరీరంలో నుంచి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించుకునేందు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

ఇవి కూడా చదవండి

కొలెస్ట్రాల్‌ను "మంచి" కొలెస్ట్రాల్‌గా పరిగణిస్తారు, ఎందుకంటే ఇది రక్తప్రవాహం నుండి అదనపు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. మరోవైపు, ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను "చెడు" కొలెస్ట్రాల్ అని పిలుస్తారు, ఎందుకంటే అధిక స్థాయిలు ధమనులలో ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి.

ఆరోగ్యకరమైన ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను ఎలా తగ్గించడంలో సహాయపడుతుంది?

తక్కువ సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్, ఫైబర్ అధికంగా ఉండే, గుండె-ఆరోగ్యకరమైన పోషకాలను కలిగి ఉన్న ఆహారాలను చేర్చడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇటువంటి ఆహారాలు %ాణూ% కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాదు మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి ఉత్తమ ఆహారాలు ఇవే:



1. బ్రౌన్ రైస్‌తో పప్పు తినండి:

అన్నం, పప్పు ఈ కాంబినేషన్ ను భారతీయులు చాలా ఇష్టపడుతారు. చాలా మంది ఈ కలయికలో వైట్ రైస్‌ను ఎంచుకున్నప్పటికీ, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్న వ్యక్తులు వైట్ రైస్ కు బదులు బ్రౌన్ రైస్ ఎంచుకోవాలి. బ్రౌన్ రైస్‌లో ఉండే నూనె చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

2. పెరుగు, బాదం:

పెరుగు, బాదం రెండూ కూడా పోషక శక్తి కేంద్రాలు. సాధారణంగా వీటిని విడిగా తింటుంటాం. అయినప్పటికీ ఈ రెండు కలిపి తింటే అవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. బాదంపప్పులో సంతృప్త కొవ్వు ఆమ్లాలు తక్కువగా ఉంటాయి, అయితే పెరుగులో ప్రోబయోటిక్‌లు ఉన్నాయి, ఈ కలయిక కొలెస్ట్రాల్ నిర్వహణలో అద్భుతంగా పనిచేస్తాయి. సంతృప్తికరమైన, పోషకమైన ఆహారం కోసం ప్రతిరోజూ పెరుగుతోపాటు బాదం తినండి.

3. వెల్లుల్లి, ఉల్లిపాయ:

వెల్లుల్లి, ఉల్లిపాయిలు భారతీయ వంటకాలకు మరింత రుచిని జోడించడమే కాకుండా అధిక కొలెస్ట్రాల్‌ను నివారించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వెల్లుల్లిలో అల్లిసిన్ ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్-తగ్గించే లక్షణాలకు ప్రసిద్ధి. ఈ రెండూ కూడా చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో కీలకం పనిచేస్తాయి.

4. గ్రీన్ టీ, నిమ్మరసం

గ్రీన్ టీ, బరువు తగ్గించే ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. యాంటీఆక్సిడెంట్లతో నిండిన గ్రీన్ టీ కొలెస్ట్రాల్-తగ్గించే గుణాలను కలిగి ఉంది. గ్రీన్ టీలో నిమ్మరసం కొన్ని చుక్కలను కలపండి. నిమ్మరసంలో ఉండే ఫ్లేవనాయిడ్లు దాని కొలెస్ట్రాల్-నియంత్రణ సామర్థ్యాన్ని మరింతగా పెంచుతాయి. ఈ రిఫ్రెష్ టీని వేడిగా లేదా చల్లగా తాగండి.

5. పసుపు, నల్ల మిరియాలు:

పురాతన భారతీయ వంటగది ప్రధానమైన పసుపు , కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంది. కొలెస్ట్రాల్-చికిత్స సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిన పైపెరిన్ అనే సమ్మేళనాన్ని కలిగి ఉన్న నల్ల మిరియాలు, కొలెస్ట్రాల్-తగ్గించే ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా సూప్ లలో చేర్చుకున్నట్లయితే చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది.ఈ ఫుడ్ కాంబినేషన్‌లను మీ డైట్‌లో చేర్చుకోవడం ద్వారా, కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు

## మహిళలకు జింక్ ఎందుకు ముఖ్యం అది లేకపోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?




స్త్రీ శరీరం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. ఇది యుక్తవయస్సు నుండి గర్భం, తల్లిపాలు, రుతువిరతి వరకు అనేక మార్పులకు లోనవుతుంది. శరీరానికి ఐరన్, కాల్షియం ఎంత అవసరమో, జింక్ ఉనికి కూడా అంతే ముఖ్యం. మన శరీరంలో పోషకాలు ఉండటం మంచి ఆరోగ్యానికి చాలా ముఖ్యం. జింక్ మన ఆరోగ్యానికి అవసరమైన ఖనిజాలలో ఒకటి. దాని లోపం అనేక సమస్యలను కలిగిస్తుంది.

జింక్ చర్మ ఆరోగ్యానికి మంచిది:

జింక్ యాంటీ బాక్టీరియల్ సామర్థ్యాల వల్ల మొటిమలు, తామర, ఇతర చర్మ సమస్యలను నివారించవచ్చు. ఇది ఆరోగ్యకరమైన చర్మాన్ని కలిగి ఉండటానికి, వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి, కొల్లాజెన్ ఏర్పడటానికి ప్రేరేపిస్తుంది.

స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ అభివృద్ధి, పనితీరు జింక్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, టెస్టోస్టెరాన్ శరీరం సంశ్లేషణకు కూడా బాధ్యత వహిస్తుంది. లైంగిక అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన హార్మోన్లు, సంతానోత్పత్తికి జింక్ చాలా అవసరం.

జింక్ మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది:

మెదడు అభివృద్ధికి, పనితీరుకు జింక్ చాలా అవసరం. ఇది న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితిని నియంత్రించడానికి, నరాల ప్రేరణల ప్రసారానికి చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది.

గుండె ,ఎముకల ఆరోగ్యాని మంచిది:

జింక్ వల్ల గుండె ఆరోగ్యం ప్రభావితమవుతుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. బలమైన రక్త నాళాలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఎముకలను రూపొందించడానికి జింక్ కీలకమైన ఖనిజం. ఇది ఎముక పగుళ్లు,బోలు ఎముకల వ్యాధి వంటి వ్యాధులను నివారిస్తుంది.

గాయం నయం చేయడానికి:

శరీరంలో జింక్ లోపిస్తే గాయాలు త్వరగా మానవు. జింక్ కొల్లాజెన్ సంశ్లేషణలో సహాయపడుతుంది, ఇది గాయం నయం చేయడానికి అవసరమైన ప్రోటీన్‌గా పరిగణించబడుతుంది. జింక్ దెబ్బతిన్న చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఇది రుచి, వాసన సామర్థ్యాన్ని పదునుపెడుతుంది.

థైరాయిడ్ పనితీరును మెరుగుపరుస్తుంది:

జింక్ థైరాయిడ్ హార్మోన్లు శరీరం జీవక్రియ, మానసిక స్థితి, శక్తి స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

## హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే.. వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు..

ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటోతెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

### గుండెపోటుకు కారణాలు

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్‌లు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

మద్యపానం: పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

ధూమపానం: పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.

## కష్టమైన సరే కాస్త అలవాటు చేసుకోండి.. 'మొక్కజొన్న రొట్టె' ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



మొక్కజొన్న ఉత్తరభారతంలో చాలా ఎక్కువగా వినియోగిస్తారు. ఇది సాధారణంగా శీతాకాలంలో వినియోగిస్తారు. దీనిని గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా వినియోగిస్తారు. ఈ మొక్క జొన్న రొట్టెలో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. కాబట్టి దీని వినియోగం ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కార్న్ బ్రెడ్ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కాలక్రమేణా బరువు తగ్గుతారు. ఈ రోటీలో టానిన్ కంటెంట్ చాలా ఎక్కువ. కాబట్టి మధుమేహాన్ని నివారిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎటువంటి భయం లేకుండా మొక్కజొన్న రొట్టె తీసుకోవచ్చు. దీనితో పాటు, ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఐరన్, ఫాస్ఫరస్, జింక్ , వివిధ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. అనామ్లజనకాలు సమృద్ధిగా ఉంటాయి. మొక్కజొన్న పిండి కంటి చూపుకు కూడా చాలా మంచిది. మొక్కజొన్న పిండితో చేసిన రొట్టెలో కెరోటినాయిడ్లు, విటమిన్-ఏ ఎక్కువగా ఉంటాయి. అందుకే ఇది మన ఆరోగ్యానికి ఎంతో మంచిది. ముఖ్యంగా కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. క్యాన్సర్, రక్తహీనత నివారణలో కూడా మొక్కజొన్న సహాయపడుతుంది. ఇది గ్లూటెన్ ఫ్రీ , బరువు తగ్గడానికి చాలా ప్రభావవంతంగా ఉంటుంది, ఎందుకంటే ఇందులో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్‌లు ఉంటాయి. ఇవి విచ్ఛిన్నం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఇది బరువును సరిగ్గా నిర్వహించడంలో సహాయపడుతుంది. కొన్నిసార్లు, జ్వరం పెరిగినప్పుడు, అన్నం తినడం ఇష్టం లేక కష్టంగా ఉంటుంది. అప్పుడు మొక్కజొన్న రొట్టె ఉపయోగకరమైన ఆహారం. అలాగే, ఈ రోటీని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది.

# శ్రీసాయినాథుని మార్గనిర్దేశనం



సబ్‌కా మాలిక్ ఏక్.. అంటే అందరి ప్రభువు ఒక్కరే అని గొప్ప సిద్ధాంతం ప్రబోధించారు షిరిడీ సాయిబాబా. ఆయన్ని పూజించడానికి%ూ%ఎలాంటి నియమాలు అవసరంలేదు. నిర్మలమైన మనస్సుతో పూజించినవారిని కరుణిస్తానని ఆయనే స్వయంగా చెప్పారు. సాయిబాబాను గురువు, సాధువు, ఫకీరు అని ప్రియంగా పిలుచుకుంటారు భక్తులు. కుల, మతాలకతీతంగా అందరూ సమానులు అని ప్రబో ధించారు సాయినాథుడు. అందుకే ఆయన్ను ము స్లింలు, హిందువులు పూజిస్తారు. మసీదులో నివసించిన సాయినాథుడు గుడిలో సమాధి అవడమే అందుకు నిదర్శనం.సాయినాథుడు గోధుమలను విసిరి ఆ పిండిని ఊరి పొలిమేరల్లో జల్లించి ఊరి నుంచి కలరా వ్యాధి ని తరిమివేసారు. నీటితో దీపాలు వెలిగించారు. భక్తు ల పాపకర్మలను తానే స్వయంగా కడిగేసేవారు. తన ను ఆశ్రయించిన భక్తులను ఎల్లవేళలా కాపాడేవారు. కోర్కెలు తీర్చేవారు. తన చెంతకు వచ్చినవారికి వారి కి ఇష్టమైన దేవుడి రూపంలో కనిపించేవారు. ఇలా ఎన్నో%ూ% ఎన్నెన్నో మహిమలను చూపేవారు. అయి నా కూడా సద్గురు సాయి తాను దైవం అని ఎప్పుడూ ఎక్కడా చెప్పలేదు. తనను దైవంగా కొలిచే భక్తులతో ఆయన ఎప్పుడూ తాను దైవాన్ని కాదని, తనను కేవలం గురువుగానే భావించాలని చెప్పేవారు. ఈ జగ త్తులో దైవానికి మించినది ఏదీ లేదని భక్తులకు బోధించేవారు సాయినాథులు. అయినా ఆయనతో కలిసి జీవించినవారు సాయిబాబా సాక్షాత్తు దైవ స్వరూపులని, ఆయన సద్గురువు మాత్రమేకాదని ఆయన లీలలు సాక్షాత్తు చూశామని విశ్వసించారు.అంతేకాదు భగవంతుడిని ఏవిధంగా ఆరాధిం చాలి. భగవంతుడి పట్ల వినయ విధేయులుగా ఎలా ఉండాలో తానే స్వయంగా ఆచరించి భక్తులకు మార్గ నిర్దేశం చేశారు సాయిబాబా. సాయిబాబా తన భక్తుల కు రెండు నియమాలు తప్పకుండా పాటించాలని ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. అవి శ్రద్ధ- సబూరి. ఈ రెండు లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని సూచించా రు. శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, దీక్ష అని, సబూరి అంటే ఓర్పు, సాధన అని సందేశమి చ్చారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా శ్రద్ధ, సబూ రి వుంటే వాటిని పరిష్కరించుకోగలుగుతారని చెప్పే వారు. భగవంతుడు సృష్టించిన జీవరాశులన్నీ సమానమే అని చెప్పడానికి, ప్రతి దానిలో తాను ఉన్నానని చాటి చెప్పడానికి భక్తులకు ఎన్నో నిదర్శనా లు చూపించేవారు. ఏదో అవినాభావ సంబంధం ఉంటేనే ఒకర్ని ఒకరు కలుసుకుంటారు. ప్రత్యక్ష లే దా పరోక్ష సంబంధం లేకుంటే ఒకరి దగ్గరకు ఇంకొక రు రారు. కనుక అలా వచ్చిన వ్యక్తులు లేదా జంతువు లు కానీ మీ వద్దకు వస్తే నిర్దాక్షిణ్యంగా వాటిని తరిమి వేయకండి. మన వద్దకు వచ్చినవారిని ప్రేమతో ఆద రించాలి. జంతువులు అయినా అంతే. తోటి వ్యక్తుల ను, జంతుజాలాన్ని ఆదరించడం వల్ల మన సంపద లు ఏమీ కరిగిపోవు. దాహార్తితో వచ్చినవారికి తాగ డానికి నీళ్లు ఇచ్చి దాహం తీర్చాలి. ఆకలితో ఉన్నవా రికి కడుపునిండా అన్నం పెట్టాలి. కట్టుకోడానికి బట్ట లు లేక బాధపడేవారికి దుస్తులు ఇచ్చి ఆదుకో. అవస రమైనవారికి నీ ఇంటి వసారాలో విశ్రాంతి తీసుకో మని చెప్పు. ఇలా మానవ సేవ చేస్తే మాధవ సేవ చేసినట్లే. భగవంతుడు సంతోషిస్తాడు. అప్పుడు ను వ్వు భగవంతుడికి దగ్గర అయినట్లే. ఇలా సాయినా థుని బోధనలు ఎంతో ప్రబోధాత్మకంగా ఉంటాయి.

# నారద ముని సంతానం



ఆబాల గోపాలానికీ తెలిసిన మునిపుంగవుడు నారదుడు. ఎల్లవేళలా నారాయణ నారాయణ అనే మంత్రం జపిస్తూ లోకాలన్నీ తిరుగుతాడు. సనాతన ధర్మ సంప్రదాయంలో మనిషి. మనీషిగా, మహాత్ము డుగా ఉన్నతిని అందుకొని ముముక్షువుగా పరమప దంచేరి మహర్షిగా దైవత్వాన్ని పొందుతాడు. ఆజన్మ బ్రహ్మచారి అయిన నారదుడు బ్రహ్మదేవుని మానస పుత్రుడు. విష్ణు భక్తుడు. పరమశివుని ప్రియశిష్యుడు. పధ్నాలుగు లోకాలను ఇచ్ఛామాత్రంగా చుట్టిరాగల బ్రహ్మర్షి. ఆధ్యాత్మిక సాధనలో ఆయనకు ఆయనే సాటి. ఎలాంటి సంసార సంబంధమైన సమస్యలు లేకుండా ఎంతో హాయిగా తిరిగే ఆయనకు ఓ రోజు విచిత్రమైన కోరిక కలిగింది. భూలోకంలో భవసాగరా న్ని దర్శించాలన్న ఆసక్తి కలిగి విష్ణుమూర్తి దగ్గరకు వెళ్ళాడు. సంసారం మాయ అంటారు కదా! అదేంటో తెలుసుకోవాలని ఉందని తన కోరికను విష్ణుమూర్తికి తెలియజేస్తాడు. భూలోకంలో ఒక కొలను (కాకినాడ దగ్గర, సర్పవరం భావనారాయణ గుడి ఎదురుగా వున్న తటాకము) చూపించి అందులో స్నా నం చేసి రమ్మంటాడు మహావిష్ణు. సరేనంటూ వెంటనే వెళ్ళి అందులో దిగి స్నానం చేసి వచ్చేసరికి, నారదుడు ఒక స్త్రీగా మారి, పూర్వజన్మ జ్ఞానాన్ని కోల్పోతాడు. అంతలో అటుగా వచ్చిన ఒక రాజు, స్త్రీ రూపంలో వున్న నారదుడిని చూసి మోహం చి ఆమెను వివాహము చేసుకుంటాడు. సంసార బం ధాల్లో చిక్కుకుంటాడు. వీరికి 60 మంది సంతానం కలుగుతా రు. కొన్నేళ్ళ తరువాత శత్రువులతో జరిగిన యుద్ధములో, రాజు తన 60 మంది పుత్రులతో సహా మరణిస్తారు. స్త్రీ రూపంలో వున్న నారదుడు అంతు లేని దు:ఖానికి గురవుతాడు.

## అధికమాసం అంటే..

మరి కొద్ది రోజులలో ఆషాఢమాసం ముగుస్తోంది. అనంతరం లక్ష్మీప్రదమైన శ్రావణమాసం ప్రవేశిస్తుంది. ఈసారి రెండు శ్రావణమాసాలు రాబోతున్నాయి.

వాటిలో మొదటిది అధికమాసం (ఈ నెల 18 నుంచి)ఇంతకీ 'అధికమాసం' అంటే ఏమిటి? అధిక శ్రావణంలో శుభకార్యాలు చేయవచ్చా? ఇలా ఎన్నో ప్రశ్నలు సహజంగానే ఎదురవుతాయి.జ్యోతిష శాస్త్ర ప్రకారం కాలగణన సూర్య, చంద్రుల ఆధారంగా జరుగుతుంది. సూర్యుణ్ణి ఆధారంగా తీసుకొని లెక్కకట్టే కాలమానాన్ని 'సౌరమానం' అనీ, చంద్రుణ్ణి ఆధారంగా తీసుకొనే సంవతర గణనాన్ని 'చాంద్రమానం' అనీ అంటారు.చాంద్రమానంలో నెల అంటే 29.53 రోజులు. దీని ప్రకారం చాంద్రమానంలో ఏడాదికి 354 రోజులు.సౌరమానంలో ఏడాదికి 365 రోజులు. అంటే సౌరమానానికీ, చాంద్రమానానికీ మధ్య ఏడాదిలో 11 రోజుల తేడా ఏర్పడుతోంది.ఈ వ్యత్యాసాన్ని సరి చెయ్యడానికి 32 నెలలకు ఒకసారి ఒక మాసాన్ని అధికంగా జోడిస్తారు. దానినే 'అధికమాసం' అంటారు.

అధికమాసంలో ఏం చెయ్యాలి?అధికమాసాలలో శుభకార్యాలను ఆచరించడం నిషిద్ధమని శాస్త్రాలు తెలియజేశాయి

# శ్రీ వేంకటేశ్వర దివ్య చరిత్ర..1

ఒకనాడు శౌనకాది మునిపుంగవులు సూతుల వారిని సకల ఇష్టార్థ సిద్ధి ప్రదంబగు పుణ్యస్థలం బేదియయి యున్నది?

శ్రీమన్నారాయణుడు భూలోకమునకు మానవుల పూజల బొందుటకు భూతలమునకు విచ్చేయుట, దానికి సంబంధించిన కథలను మాకు చెప్పవలసినది అని ప్రార్థించిరి.

అంతట సూతులవారు %--% మునులారా!

భూలోకము మొత్తము మీద శ్రీవేంకటాచలము శ్రేష్ఠతరమయిన పుణ్యస్థలము, అందు శ్రీమహావిష్ణువు వేంకటేశ్వరుడై కలియుగమున దైవమై భక్తుల కోరికలీడేర్చుచుండును

తన భక్తుల కోరికలను తీర్చుటయందు శ్రీవేంకటేశ్వరుని ముందు సర్వదైవములున్నూ తీసికట్టుగానేయుందురు.

అనగా విని శౌనకాదులు మహానుభావా

ఆ మహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరుడైన విధము,

ఆ శ్రీ వేంకటేశ్వరునికి చెందిన అనేకానేక లీలలను, మాకు తెలియజెప్పి, పుణ్యము కట్టుకొనుమనీ, తమ్ము మహానంద భరితులుగా నొనర్చవలసినదనిన్నీ కోరిరి.

అంతట సూతులవారు మునీశ్వరులారా! నేను ఆ మహిమాన్వితుని వేంకటేశ్వరుని లీలలు చెప్పుట కెంతటివాడను,

కాని మీరు ఆసక్తితో భక్తిశ్రద్ధలతో వినకోరెదరని నేను భావించి శ్రీ వేంకటేశ్వరునకు చెందిన యేవియో కొన్ని లీలలను చెప్పగలవాడను అని తన సహజ వినయమును ప్రకటించుకొని హృదయము గురువైన వేదవ్యాసుని తలపోసెను.

అట్లు వేదవ్యాసుని తలచుకొనుట వలన సూతులవారికి తాను శౌనకాదులకు చెప్పబోవు కథా విశేషములు అన్నియు కళ్ళకు కట్టినట్లు అవగతమయ్యెను. అనంతరము శౌనకాది మహర్షులతో యిట్లు చెప్పసాగినారు.

మునులారా! నారదుడు మహాభక్తుడు. అతడు మఱి యెవరోకాడు. సాక్షాత్తూ బ్రహ్మదేవుని కుమారుడే, భగవద్భక్తులను అభిమానించు నారదుడు సజ్జనుల పాలిట కామధేనువుగ నుండి గర్వముతో పెటపెటలాడువారిని ఒక చూపు చూసి గర్వపు కోరలనుతీసి వినోదించు స్వభావము కలవాడు.

నిరంతరము శ్రీమన్నారాయణుని నామస్మరణతో పరవశుడై గానము చేయుచూ యెచ్చట నాటంక మనునది లేకయే త్రిలోకములలో సంచరించు నారదుని మహిమ నారాయణునకు తెలియును.

నారాయణుని లీలలు నారదునకు తెలియవలసినంతగా తెలియును.

ఒకనాడు తన జనకుడగు బ్రహ్మదేవుని సందర్శించుటకై సత్యలోకమునకు ప్రయాణమయి వెడలినాడు.

పద్మాసనమున నాలుగు మోములతో చక్కగ కూర్చునియున్నాడు బ్రహ్మ, ఆయన భార్య అందాల రాశి, చదువుల తల్లియయిన సరస్వతీదేవి వీణ పై సామగానము చేస్తూ భర్తచెంత కూర్చోని యున్నది.

ఇంద్రుడు మున్నగు దిక్పాలకులు, సూర్యుడు మున్నగు కాంతులీను గ్రహములూ, అనేక మంది మునులు, ముఖ్యముగా సప్తఋషులు, అప్పటికే ఆ సభలో తమ అర్హమైన ఆసనముల నలంకరించియుండిరి.

అటువంటి మహాసభకు నారద మునీంద్రుడు విచ్చేసి వినయ పూర్వకంగా బ్రహ్మ, సరస్వతులకు నమస్కరించాడు. వారు నారదుననుగ్రహించి దీవించినారు.

నారదుడు ఆ సభకు వచ్చుట సభాసదులకాసక్తికరముగా నుండెను. కారణము నారదుడు త్రిలోక సంచారి కదా. అతడు దేవతల వద్దకు వెడలును, రాక్షసుల వద్దకు వెడలును ఆయన ఎక్కడకు వెడలినను అడ్డు ఆపులుండవు కదా!

అందువలన అచ్చటి విశేషము లిచ్చటను, ఇచ్చటి విశేషము లచ్చటను ముచ్చటించుట ఆయన కుండనే యున్నది.

అందువలననే నారదాగమనం ఆనందకరమగుట బ్రహ్మదేవుడు తనయుని ఉచితాసనమలంకరింపజేసి యిట్లనెను

కుమారా! నారదా! నీవు మహాభక్తులలో ఒకడవు. లోకోపకార కార్యక్రమములు నిర్వహించుటయందు నీ ఆసక్తి, శక్తి నాకు తెలియనివి కావు.

నీచే నాకొక మహాకార్యము జరుగుదగియున్నది. అందువలన నీ వర్షుడవని నేననుకొందును. ఇంతకు అది ఏమన...

మానవులందరూ దైవభక్తియనునది దానంతయులేక నాస్తిక భావములతో నజ్ఞానాంధ కారమున కొట్టుమిట్టాడుచున్నారు. మూర[illegible]భావములు కలిగి, ఆ మనుష్యులు బరితెగించి యిష్టము వచ్చినట్లు చేయరాని పాపము లెన్నియో చేస్తూ యున్నారు.

తల్లితండ్రుల మాటలు పిల్లలు వినుట లేదు. భర్తల మాటలకు భార్యలు విలువనిచ్చుట లేదు. పెద్దవారిని గౌరవించుట, గురువుల పట్ల భక్తి కలిగియుండుట యివి భూలోకమున నీ కలియుగమున నల్లపూసలగుచున్నవి.

ఇవి అన్నియు మానవులందు పొడజూపుటకు కారణము యీ సర్వలోకము లకూ సర్వగ్రహ నక్షత్రాదులకు మొత్తము మీద సర్వ ప్రకృతి సృష్టికి కారకుడైన దైవము యొక్క చింతన లేకపోవుటయే.

పైగా యీ కలియుగమందు శ్రీమహావిష్ణువుయొక్క అవతారము లేకపోయెను. కనుక, నారదా! ఇంతకూ నేను చెప్పబోవునదీ, నీవు చేయవలసినదీ యేమనగా నీ యొక్క నేర్పు చూపించి, యోచించి యెట్లయిననూ శ్రీమహావిష్ణువు భూలోకమున అవతరించునట్లు చేయవలెను.

దానివలన మానవ కళ్యాణమగును. మరల భూలోకవాసులందు ఆస్తికత్వము ప్రబలుటకు వీలుండును అనెను.

సభలో గల ఇంద్రాదులకు బ్రహ్మదేవుని ఆనందమును రేకెత్తించినది. జనకుని మాటలను శ్రద్ధగా విని, నారదుడు తానా పనిని చేయబూనుట లోకోపకారమని భావించి చేయుటకు నిశ్చయించుకొని మరల తండ్రికి నమస్కరించి శెలవు గైకొని వీడి వెడలినాడు.

కశ్యపాది మహర్షులు గంగానది ఒడ్డున కలియుగ రక్షణార్థం క్రతువు చేయ నిర్ణయించారు.

యజ్ఞం ఆరంభించే సమయానికి నారదుడు అక్కడకు వచ్చి, అక్కడ ఉన్న కశ్యప, ఆత్రేయ, మార్కండేయ, గౌతమాది మహర్షులను చూసి, ఆ మహర్షులను

క్రతువు దేనికొరకు చేస్తున్నారు,

యాగఫలాన్ని స్వీకరించి కలియుగాన్ని సంరక్షించే వారు ఎవరు అని ప్రశ్నను వదలి నారదుడు వెడలిపోగా వారలు చర్చించుకొనసాగిరి.

కొందరు మునులు "బ్రహ్మ గొప్పవాడని కొందరు "కాదు విష్ణువే గొప్పవా"డనిరి. మరికొందరు 'కాదు' శంకరుడు గొప్పవాడనిరి.

తుదకు ఆయన గొప్పవారు, ఈయన గొప్పవారని అనుట నుండి ఈయన తక్కువవారు ఆయన తక్కువవారని అనుటవరకు దిగినది. చిలికి చిలికి గాలివాన అయినది.

వాదోపవాదములు పెచ్చు పెరిగినవి. ఇవి విని కొందరు పెద్దలు "ఋషులారా! న్యాయా న్యాయములు, ధర్మసూక్ష్మములు, నీతి సూత్రములు ప్రకటించు అర్హత గలిగిన మీరు ఈ విధముగ తర్జన భర్జనలతో పరస్పర నిందలతో అసలు పని మరచుట న్యాయమా? నారదుడు విజ్ఞాన సంపన్నుడు, ఆయన మనకు చాలా ముఖ్యమైన ఒక సమస్యను గుర్తుకు తెచ్చి వెడలినాడు.

మనము కార్యశూరులమయి సమస్యను పరిష్కరించు మార్గమును కనుగొనవలెనే కాని వ్యర్థ వాదోపవాదములు కిది తగిన కాలము కాదు గదా అనిరి.

"సత్త్వగుణము, రజోగుణము, తమోగుణము అను త్రిగుణములందు సత్త్వగుణమే మహోన్నతము కదా! అందువలన త్రిమూర్తులలో సత్త్వ గుణ ప్రధానుడెవ్వరో గ్రహించుట శ్రేయస్కరము.

మునులారా! మీ యందరి యందును త్రిమూర్తులను పరీక్షింపగల సమర్థుడెవ్వరో యాతనిని ఎంపిక చేసి పంపుడు, అందువలన మన సందేహము తీరుట జరుగును" అని కూడ ప్రవచించిరి.

మునులు దాని కంగీకరించినారు. కాని అది కత్తి పై సాము వంటిది అని వారికి తెలియకపోలేదు.

సరే ఎవ్వరిని పంపిన బాగుండునని బాగుగా యోచించసాగిరి మునీశ్వరులు, అంతలో కొంతమంది మన మునులలో ఘనుడగువాడు ఒక్క భృగువు మాత్రమే, అతడు మహా తపస్సును చేసి శక్తిని సంపాదించినవాడు.

ఆయన మాత్రమే ఈ మహా కార్యమును నిర్వహించుటకు సమర్థుడు అని వారు పలికినారు

ఇది అంతయు శ్రద్ధతో ఆలకించు చున్న మునులందరూ మహానుభావ అటువంటి మహోన్నత వ్యక్తి ,విష్ణుస్వరూపుడైన భృగు మహర్షి చరిత్రను మాకు తెలియజేయ వలసినదిగా కోరినారు

దానికి సూతమహర్షి చిరు మందహాసముతో ఆ వృత్తాంత మంతయు తెలియజేయుటకు సంకల్పించినారు

శ్రీనివాస గోవిందా,

శ్రీ వేంకటేశా గోవిందా,

భక్తవత్సల గోవిందా, భాగవతప్రియా గోవిందా

గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.

# హనుమంతుడి పుత్రుడు మకరధ్వజుడు!





వాయుదేవుడి వరంతో అంజనాదేవి, కేసరిలకు జన్మించిన ఆంజనేయస్వామి సాక్షాత్తు పరమశివుని అవతారుడు. ప్రధానంగా రామాయణంలో శ్రీరాముని భక్తుడిగా పేరుగాంచాడు. ఇతర కొన్ని పురాణాలు, ఉపనిషత్తుల ప్రకారం ఆంజనేయస్వామికి భార్య సువర్చలాదేవి వున్న ట్టే ఆయనకు ఒక కొడుకు ఉన్నాడు. కానీ ఈ విష యం చాలామందికి తెలియదు. ఆంజనేయస్వా మి కొడుకు ఎవరు? అతని జన్మ రహస్యం%ూ% ఆం జనేయస్వామి ఆయన కొడుకును గుర్తించిన విధానం అన్నీ అద్భుతంగా జరిగిన సంఘటనలే.

రామాయణ కథ ప్రకారం సీతాదేవిని వెతక డానికి ఆంజనేయస్వామి లంకకు వెళతాడు. సీతాదేవిని అప్పగించమని ఆంజనేయస్వామి చేసిన హితబోధ రావణాసురుడికి నచ్చదు. అత ను సైన్యాన్ని పిలిచి ఆంజనేయుడి తోకకు నిప్పం టించమంటాడు. ఆంజనేయస్వామి నిప్పంటిం చిన తోకతో లంకంతా అంటించాడు. చివరకు లంక నుంచి తిరిగి రాములవారి చెంతకు వెళు తూ సముద్రంలో మునిగి తోకకున్న మంటను ఆర్పుకుని సేదతీరాడు. ఆంజనేయస్వామి సము ద్రంలో మునిగినప్పుడు ఆయన శరీరం నుంచి వెలువడిన ఒక స్వేదబిందువు జలకన్య నోటిలోకి ప్రవేశించడంతో ఆమె గర్భం దాలుస్తుంది. ఈ విషయం గ్రహించిన హనుమంతుడు సముద్రం నుండి బయటకు వెళ్ళిపోతాడు.

కొన్నిరోజుల తరువాత పాతాళరాజు మైరా వణుడి భటుల వలలో ఆ జలకన్య చిక్కుతుంది. మైరావణుడికి ఆహారంగా ఆ జలకన్యను భటులు రాజుదగ్గరకు తీసుకువెళతారు. ఈ క్రమంలోనే జలకన్య పొట్టకోసినప్పుడు ఆమె గర్భంలో ఓ వింత శిశువు కనిపిస్తాడు. ఆ శిశువు శరీరం సగ భాగం కోతిని సగభాగం చేపను పోలి ఉంటుంది. ఈవిధంగా రెండు రూపాలు కలిగి ఉన్నటువం టి ఆ జీవికి మకరధ్వజుడు అని నామకరణం చేశారు. మైరావణుడు అతన్ని ద్వారపాలకుడిగా నియమించాడు. మకరధ్వజుడు సాహసోపేత మైన యుద్ధవీరుడు.

రావణాసురుడు రాముడితో యుద్ధంచేసే సమయంలో రామలక్ష్మణులను బంధించి మైరా వణుడి కోటలో బంధించాడు. ఈ విషయం తెలు సుకున్న ఆంజనేయుడు రామలక్ష్మణులను విడి పించడానికి మైరావణపురానికి వెళతాడు. అక్క డ మకరధ్వజునితో హనుమంతుడు తలపడాల్సి న పరిస్థితి తలెత్తుతుంది. ఈ క్రమంలోనే మకర ధ్వజుని బలపరాక్రమాలను చూసి ఆంజనేయ స్వామి విస్మయానికి లోనై నీవు ఎవరి పుత్రుడవు ? అని అడుగుతాడు. మకరధ్వజుడు తాను హను మంతుడు పుత్రుడినని చెప్పగా ఆశ్చర్యపోయిన ఆంజనేయస్వామి తాను బ్రహ్మచారని చెప్తాడు. జరిగిన సంఘటనలన్నిటినీ కళ్లు మూసుకుని తన మనోనేత్రంతో హనుమంతుడు గుర్తుచేసుకు న్నాడు. అప్పుడే అతడికి తన స్వేద బిందువు జల కన్య నోటిలోకి పోవడం ద్వారా మకరధ్వజుడు జన్మించాడని భావించి, అతనిని ఆలింగనం చేసు కొని పరవశించిపోతాడు. మైరావణుని సంహా రించి రామలక్ష్మణులను విడిపిస్తాడు. మకరధ్వ జుడుని పాతాళానికి అధిపతిని చేసి రామలక్ష్మణు లను తీసుకుని వెళ్ళిపోతా డు ఆంజనే యస్వామి.